ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 24, 2007

1వ శా. ప. II స. వాల్యూం -- II నంబరు --6

శక సంవత్సరము - 1929, శ్రావణం - 2

**TUESDAY, THE 24th JULY, 2007**

**1 L.C. I I S. VOL-- I I No. - 6**

**2 - Sravan, 1929 - S.E.**

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | ః | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పాలడుగు వెంకటరావు |
| | | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీమతి పుల్లా పద్మావతి |
| | | శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి.సుశీల |

--------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )
(రెండవ సమావేశము : ఆరవ రోజు )
మంగళవారము, జూలై **24, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుని మాతృమూర్తి గురించి చేసిన వ్యాఖ్యలను గురించి

2. సభా కార్యక్రమము

    1. వాయిదా తీర్మానముల గురించి
    2. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుని మాతృమూర్తి గురించి చేసిన వ్యాఖ్యలను గురించి

3. ప్రభుత్వ తీర్మానము

    తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

5. ప్రకటనలు

    1. ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 23-7-07 తేదీన ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల వివరాలు
    2. పైన పేర్కొనబడిన ప్రభుత్వ బిల్లులు 25-7-07 తేదీన శాసనసభలో చర్చించబడుట గురించి
    3. శాసన పరిషత్తు ఉపాధ్యక్షుని ఎన్నిక గురించి
    4. శ్రీ మహమ్మద్ జానీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన విషయం గురించి

6. శాసన పరిషత్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ మహమ్మద్ జానీ గారికి అభినందనలు తెలిపే అంశం గురించి

7. సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

8. ప్రకటనలు

    1. టి.ఆర్.ఎస్. పార్టీ ఉపనాయకునిగా శ్రీ హెచ్.ఎ.రెహ్మాన్ వ్యవహరించుట గురించి
    2. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్‌కి సంబంధించిన సమావేశం 24-7-07 సాయంత్రం 5.00 గంటలకు సెంట్రల్ హాల్‌లో జరిగే విషయం గురించి


&&&

## సభా కార్యక్రమము

## గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుని మాతృమూర్తి గురించి చేసిన వ్యాఖ్యలను గురించి

మిస్టర్ ఛైర్మన్ః నౌ క్వశ్చన్ అవర్.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః మేము ల్యాండ్ రిలేటెడ్ మ్యాటర్స్ మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ దాడి వీరభద్ర రావుః అడ్జర్న్‌మెంట్ మోషన్స్ రెఫర్ చేయడానికి పర్మిషన్ ఇవ్వండి.

MR. CHAIRMAN : I have seen your adjournment motion....అందరూ కూర్చోండి. Nothing has happened. ......ఈ హౌస్‌కు సంబంధించి ఏమి చెప్పినా I do not know what had happened out side this House. What had happened in this House, will become the roperty of this House....

శ్రీ దాడి వీరభద్రరావుః అసెంబ్లీలో జరిగిన ప్రొసీడిం గ్స్ మీద మేము మాట్లాడడం లేదు. రాష్ట్రంలో ఉన్న మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడారు. ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక బాధ్యత వారికి లేదు. ఈ జాతికి క్షమాపణ చెప్పాలి.

(తెలుగుదేశం సభ్యులు కన్నతల్లిని అవమానపరిచిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని, తల్లిని అవమాన పరిచిన డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా అనర్హుడని సభలో ప్లకార్డ్స్ ప్ర దర్శిస్తూ స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR. CHAIRMAN : Before I go through the adjournment motion, anything happened out side this House, will not become the property of this House. You know that. You are a senior member. Please adhere to the Rules and Practices ....

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, హౌస్‌లో జరిగిన దానిని ప్రస్తావించదలచుకోలేదు. శాసనసభ్యులకు సంబంధించిన హక్కులకు భంగం కలిగించే దానిని ప్రస్తావిస్తాము. ముఖ్యమంత్రిగారు అవుట్‌సైడ్ ది హౌస్ కూడా అదే మాట్లాడారు. నిన్న మరల ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ తప్పనిసరిగా అదే మాట మాట్లాడారు, నా తల్లి కడుపున పుట్టకపోయినా బాగుండేదని........

( మైక్ కట్ చేయబడింది. )

(Interruptions)

MR. CHAIRMAN : I heard you. I have noted all your points. Please resumes your seats. )

శ్రీ దాడి వీర భద్రరావు: అందరినీ కడిగేస్తానని మాటలు బయట ప్రస్తావించారు. 41 మంది ఎమ్ఎల్ఏలను లేపేస్తానని అన్నారు. శాసనసభ్యులను లేపేస్తానని అన్నారు. వారికి రక్షణ లేకుండా పోయింది. దానికి ఆయన క్షమాపణ చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని కడిగి వేస్తున్నారు. లా అండ్ ఆర్డర్‌ను కడిగివేస్తున్నారు. రాజ్యాంగాన్ని కడిగివేస్తున్నారు.

(అంతరాయం )

ఉ. 10.10

MR.CHAIRMAN: If the House is not .in order, I cannot conduct the House.....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ......

(అంతరాయం)

MR. CHAIRMAN: Please resume your seat.

## సభా కార్యక్రమము

## 1. వాయిదా తీర్మానముల గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈ హౌస్‌లో మాట్లాడినటువంటి అంశం ఈ హౌస్ ప్రాపర్టీ కాదు. We should not discuss it. అవుట్‌సైడ్ ది హౌస్ అని వారన్నారు. If it is outside the House, let us verify it. వెరిఫై చేసి అవసరం ఉంటే, పర్మిషన్ ఇవ్వొచ్చు. Nothing wrong. ఇక్కడ డిస్కషన్ అంశం కాదు. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చాలా ఇంపార్టెంట్ మ్యాటర్స్ మీద ఇచ్చాము. మా స్టేట్ పార్టీ సెక్రటరీస్ ఇద్దరూ మూడవ రోజు ఇన్‌డెఫినెట్ హంగర్ స్ట్రైక్‌లో ఉన్నారు. ల్యాండ్ అండ్ ల్యాండ్ రిలేటెడ్ మ్యాటర్స్ మీద హంగర్‌స్ట్రైక్ చేస్తున్నారు which the Government is also particular to distribute the land. We are for the distribution of land అని అన్నారు. కోనేరు రంగారావు గారి కమిటీ వేశారు. అందులో ఉన్నటువంటి వాటిని ఇంప్లిమెంట్ చెయ్యండి. పేద వాళ్లకు భూ దాహం తీర్చమని చెప్పాము.

MR. CHAIRMN: I know .that the matter you are rererring is happened out side this House You come in different manner I will take a decision......

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, అవుట్‌సైడ్ ది హౌస్ వారు మాట్లాడిన విషయమే మేము ప్రస్తావిస్తున్నామని మీకు తెలియపరుస్తున్నాము. ప్రెస్ మీట్‌లో కూడా చెప్పడం జరిగింది. ప్రెస్ మీట్‌లో వాళ్లు రీటరేట్ చేసారు.

MR.CHAIRMAN: You are referring to the matter....

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన విషయం సార్. శాసనసభ హక్కులకు సంబంధించిన విషయం సార్. దీనిగురించి ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి. మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి.

MR.CHAIRMAN: I have given enough time.. I am not allowing any body.........

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఒక విన్నపం సార్. శాసనసభలో నిన్న అక్కడ నిన్న జరిగింది. రోజూ ఈ విధంగా అయితే క్వశ్చన్ అవర్ పోతుంది. ఇక్కడ ఈ ఫోటో చూడండి, ఎవరు ఎవరిని కొడుతున్నట్లుందో చూడండి.

(అంతరాయం)

MR.CHAIRMAN: Now, the House is adjourned for 10 minutes.

(The House then adjourned at 10.15 AM)

(The House reassembled at 10-47 am with Hon'ble Chairman in the Chair)

## 2. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుని మాతృమూర్తి గురించి చేసిన వ్యాఖ్యలను గురించి

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

MR. CHAIRMAN: Let us go to the Question Hour.

SRI PUVVADA NAGESWARA RAO: We have come in some other form. మీరు అన్నారని మేం వేరే విధంగా నోటీసు ఇచ్చాం .

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు క్షమాపణలు చెప్పాలని డిమాండు చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలి.

(అంతరాయం)

MR.CHAIRMAN: The House is not in order. I cannot give mike to any one.

శ్రీ సింగం బసవపున్నయ్య: తల్లిని గౌరవంగా మాట్లాడారు కానీ.....................

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ ప్రభుత్వం ముందుగా నేర్చుకోవలసింది.............................

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: అసెంబ్లీకి సంబంధించిన స్టేట్‌మెంట్ అసెంబ్లీకి సంబంధించింది. మీరు ఆ విషయాలు మెన్షన్ చేస్తూ ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇది సార్వభౌమాధికారం కాదు. ముఖ్యమంత్రిగారు.............

MR.CHAIRMAN: I have mentioned earlier. You come in a different form. I will verify what is said outside the House and I shall certainly examine.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, వారు ఫండమెంటల్‌గా, రాజ్యాంగబద్ధంగా నడవాలి కానీ................

ఉ. 10.50

ప్రజల్ని గౌరవించాలి. మహిళల్ని గౌరవించాలి. రాజకీయ పార్టీల్ని గౌరవించాలి. అన్ని రాజకీయ పార్టీలకు సమానవకాశాలు ఇవ్వాలి. అధికారంలోకి వచ్చేశాం కదా అని తమ ఇష్టం వచ్చిన భాషను వాడటం కుదరదండీ.....

(ఈ దశలో పాలక, ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

ముఖ్యమంత్రిగారు జాతికి క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఏ సభలో అన్నప్పటికీ, మొత్తం జాతికి క్షమాపణ చెప్పాలి....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

MR. CHAIRMAN: Kindly go to your seats.

(కన్నతల్లిని అవమానపరిచిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి డిమాండ్)

MR. CHAIRMAN: Veerabhadra Rao garu, please ask your Members to take their seats.

(అంతరాయం)

Please resume your seats. I am calling the Minister for Revenue.

(కన్నతల్లిని అవమానపరిచిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలంటూ తిరిగి నినాదాలు )

శ్రీ కె. దిలీప్ కమార్ : అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి...

(అంతరాయం )

MR. CHAIRMAN: Don't you want to hear to what your colleague T.R.S. Member says?

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా,

ఇనుము విరిగేనేని
ఇమ్మారు ముమ్మారు కాచి
అతుకవచ్చు క్రమము తోడ
మనసు విరిగేనేని మరి అంటగారాదు
విశ్వధాభిరామ వినుర వేమ

రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చిన విశ్వ విఖ్యాత వేమనగారు అన్నారు. నేనేమి చెపుతున్నాను అంటే ఇందాక పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఆ పర్టిక్యులర్ స్టేట్‌మెంట్ ఏ హౌజ్‌ది అయినా కావచ్చు. కాని నేను నిన్నటి నుండి టి.వి.ల్లో గమనిస్తున్నాను. అదేమిటంటే, బయట కూడా సి.ఎం.గారు దాన్ని రిపీట్ చేస్తూ మాట్లాడారు.......

MR. CHAIRMAN: You are not telling any new thing.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, సభా సాంప్రదాయాల్ని కాపాడాలంటున్నారు. అది ఆ హౌజ్‌లో కావచ్చు, ఈ హౌజ్‌లో కావచ్చు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటం కోసమే ఇక్కడకు వచ్చామని, వాటిని రక్షించుకోవడంలో మీకెంత ఆదుర్దా ఉందో, మాకు అంతే ఉంది అని ముఖ్యమంత్రిగారు చెప్పింది టి.వి. ఛానళ్లో చూపిస్తున్నారు. నేను చాలాసార్లు చూశాను......

(కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

నేనేమంటున్నాను అంటే ........

(అంతరాయం)

మీరు వినండి. ఓపిక ఉండాలి.

MR. CHAIRMAN: You are not telling new thing.

శ్రీ కె. దిలీప్ కుమార్ : ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే తల్లుల్ని అవమానపరచడం నా ఉద్దేశ్యం కాదన్నారు......

MR. CHAIRMAN: Please resume your seat. I have called the Minister for Revenue.

శ్రీ కె. దిలీప్ కుమార్ : ఒక్క మాట వినండి సార్ .....

MR. CHAIRMAN: I am not allowing you.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌ. ప్రతిపక్ష సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కౌన్సిల్ ఏర్పడిన రోజునే మీ సమక్షంలో మనమందరం చర్చించుకున్నాము. కౌన్సిల్‌లో చర్చలు ఫలప్రదం కావాలనుకున్నాము. చర్చలు ప్రజలకు మరింత మేలు చేకూర్చే విధంగా ఉండాలనుకున్నాము. నిన్న కూడా ఈ విషయం గురించి శాసనసభలో చర్చ జరిగింది. అక్కడ జరిగిన సంఘటన ఇక్కడ ప్రస్తావించడం సరి కాదంటూ మీరు వాళ్ల అపీల్‌ను రిజక్టు చేశారు. అయితే బయట ముఖ్యమంత్రిగారు అన్న మాటల్నే ఇక్కడ చర్చిస్తామంటున్నారు, దానికి మీరు అభ్యంతరం చెప్పలేదు నాకు తెలిసినంత వరకు. మీరు వాళ్లను వేరే ఫార్మ్‌లో రమ్మన్నారు. మీరు ఎప్పుడైనా చర్చకు పెట్టండి. ముఖ్యమంత్రిగారు ఏ context లో అన్నారో, ఏ సందర్భంలో అన్నారో, మీరు ఎప్పుడు లిస్ట్ చేస్తే అప్పుడు ఇక్కడకు వచ్చి ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. ఈ రోజు ఇక్కడి బిజినెస్ చాలా ముఖ్యమైనది. కేవలం కొన్ని పక్షాలకు సంబంధించిన సభ కాదు ఇది. అనేకమైన ప్రశ్నలు ఉన్నాయి. మీ ద్వారా ప్రజలకు సమాచారం పంపించవలసిన అవసరం ఉంది. కాబట్టి బిజినెస్‌ను కొనసాగించమని

కోరుతున్నాను. మీరు ఇప్పటికే వారికి చెప్పారు. వారికొక అవకాశం ఇచ్చారు వేరే ఫార్మ్‌లో రమ్మనమని. వస్తే మీరు అలా చేయండి. సంబంధిత మంత్రి గాని, ఇతరులు కాని జవాబు చెపుతారు. ఏ context లో అన్నారు, అందులోని ధర్మాధర్మాలు ఏమిటి అనే దాన్ని మీ ద్వారా ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈనాటి అజెండాను పూర్తి చేయడానికి సహకరించవలసిందిగా ప్రతిపక్ష సభ్యుల్ని కోరుతున్నాను. ....

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ....

(పాలకపక్షం నుండి అంతరాయం)

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, వీరభద్రరావుగారికి ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

MR. CHAIRMAN:Mohan Reddy garu, I have given enough time to all the Members here. మంత్రిగారు ఏమి చెప్పారు? The issue can be brought in different form as directed by the Chair. He has not gone into the subject at all. He has stated that as directed by the Chair, the matter can come up for discussion in different form with details and the Chair can examine it. He never referred to what is there and what is not there.

శ్రీ దాడి వీరభద్రరావు : పెద్దల సభ అంటూ మంత్రిగారు రిఫర్ చేశారు, కాబట్టి దాన్ని గురించే నేను చెపుతాను....

మిస్టర్ ఛైర్మన్ : చెప్పడం వరకే ఉంది. ఎవరు పాటిస్తున్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు : అయ్యా, వినండి మేము పాటిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : పెద్దల సభలో లిమిట్స్‌ను క్రాస్ చేయరు. They observe boundaries. It is not that I am obstructing you. There are certain limitations.

(శ్రీ వై.వెంకటబాబు రాజేంద్ర ప్రసాద్ నుండి అంతరాయం)

సభలోకి ఎంటర్ కాగానే, I have given you a chance and you have efficiently focussed

ఉ. 11 .00

అక్కడ బ్రేక్ చేసి, ఇక్కడ బ్రేక్ చేస్తే ... Please don't break the Rule Book.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, పెద్దల సభ ప్రజాస్వామిక విలువలతో రాష్ట్రంలో పోదాము, వాటిని కాపాడండి అని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించాల్సిన అవసరం ఉంది . పెద్దల సభ అన్నపుడు ఎవరు తప్పుచేసినా మందలించాలి . సలహా ఇచ్చే బాధ్యత పెద్దల సభమీద ఉంది . ఎవరు ఏమి మాట్లాడినా మాకు సంబంధం ఏమిటని వూరుకుంటే ప్రయోజనం

లేదు . పెద్దలుగా మనకు బాధ్యత ఉంది . ప్రజాస్వామ్యం నాశనం అవుతుంటే అది తప్పు అని ప్రభుత్వానికి సూచన చేయాల్సిన అవసరం ఉంది .

మిస్టర్ ఛైర్మన్ : హౌస్‌లో మీ అభిప్రాయం, అందరి అభిప్రాయం తెలుసుకోవాలి . ఒకరి అభిప్రాయం ఉండదు . అందుకని మీరు వేరే ఫాంలో రండి . దానిని పరిశీలిస్తాను . రిజల్యూషన్ చేస్తే గురువారం వరకు రిజల్యూషన్ ఉంటుంది . నాన్ అఫీషియల్ డే ఉంది . 311 క్రింద గానీ, 70 క్రింద గానీ మీరు వస్తే we can discuss it with full details. పేపరులో రాసి ఇచ్చి చదవమంటే నేనెక్కడ చదువుతాను ? Please come in different form so that I can examine it. ఏదన్నా లక్ష్మణరేఖ దాటితే బాగుండదు . ఆ లోపల ఉంటే పెద్దల సభ అవుతుంది . లక్ష్మణ రేఖ దాటవద్దండీ .

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్ర రావు : రావణరాజ్యంలో ఎటువంటి విలువలు లేవు .

ఉ . 11 .10

మిస్టర్ ఛైర్మన్ : ఏదో ఒకటి నేను చెప్పేది ఏమిటండీ ? అక్కడ జరిగిన విషయం మనం మాట్లాడడం ఎంతవరకు ...........

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు చాలా చిన్నవారు కాదు . మీకు మేము చెప్పే వాళ్లం కాదు . 150 సంవత్సరాల క్రిందట స్వా తంత్ర్యం కోసం పరాయి పాలకులతో మనం ఎందుకోసం పోరాటం చేశాము ? స్వాతంత్ర్యం అంటే ప్రజాస్వామ్యం కానీ సార్వభౌమాధికారం కాదు . ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యం ? ఈ ప్రజలను రక్షించడం కోసం కాదా ప్రభుత్వం ఉన్నది ? ప్రభుత్వం తప్పుడుదోవన పోతుంటే రాజకీయాలకు అతీతంగా చర్చించాల్సిన అవసరం ఉంది . ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తుంది . శాసనసభ్యుల అధికారాలను పతనం చేస్తుంది .

MR. CHAIRMAN: I am only a Chairman and I am not a politician today.

శ్రీ దాడి వీరభద్ర రావు : రాష్ట్రప్రభుత్వం శాసనసభ్యులకు రక్షణ ఎక్కడ ఇస్తుంది ? ముఖ్యమంత్రిగారు వెంటనే క్షమాపణ చెప్పాలి . ఇప్పటికే ఆలస్యం అయింది . వారు క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము .

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్ర రావుగారూ, మీరు కూర్చోండి .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులచే అంతరాయం )

వీరభద్ర రావుగారూ, నాగేశ్వర రావుగారూ, నేను చెబుతున్నాను . ఎందుకు మనకు ఈ సీన్ ? బాగాలేదు . I have given you a chance. I have to name the members who are obstructing the proceedings of the House. Don't force me everyday.

శ్రీ దాడి వీరభద్ర రావు : సస్పెండ్ చేసుకుని సభ నడుపుకుందామనే సంప్రదాయానికి దయచేసి స్వస్తి చెప్పండి. ప్రతిపక్షం లేకుండా రాజ్యం ఏలాలని అనుకుంటున్నారా ? రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్షంలో పనిచేశారు . ఆయనకు విలువ ఇచ్చాము, ప్రొటెక్షన్ ఇచ్చాము . రక్షణ కల్పించాము .

## ప్రభుత్వ తీర్మానము

### తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, రిపీటెడ్‌గా ప్రభుత్వం తరఫునుండి నేను గానీ, అధ్యక్షుడుగా మీరుగానీ ఈ సభ నడిపించడానికి సహకరించమని కోరినా కూడా సభకు అంతరాయం కలిగించే ప్రయత్నం కొందరు చేస్తున్నందుకు ఈ రోజు ఎజెండా నడపడానికి ఈ పద్ధతి సాధ్యపడదు కనుక మాకు ఇష్టం లేకపోయినా ఇతర సభ్యుల తాలుకు బిజినెస్ పూర్తిచేయడం, కొద్ది రోజులలో అనేక అంశాలమీద చర్చించాలని మిగతా సభ్యులు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత కొంత మాకు బాధాకరమైన విషయమైనా నేను ఈ రిజల్యూషన్ మూవ్ చేయలని అనుకుంటున్నాను . Sir, with your permission, I beg to move:

" That under sub rule (2) of Rule 308 of Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members be suspended from the service of the House for one day:

Sri Bommidi Narayana Rao
Sri Ch. Varaprasad
Sri Chennad Sudhakar Rao
Sri Dadi Veerabhadra Rao
Sri Ibrahim Bin Abdullah Masquati
Smt. Masala Padmaja
Sri Palle Ragunath Reddy
Sri Sidda Raghava Rao
Sri Venkata Siva Reddy Mundla
Sri P. Yadagiri
Sri Yelamanchili Venkata Babu Rajendra Prasad
Sri Revanth Reddy
Sri B. Raghavendra Reddy "

MR. CHAIRMAN: Motion moved. The question is:

" That under sub rule (2) of Rule 308 of Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members be suspended from the service of the House for one day:

Sri Bommidi Narayana Rao
Sri Ch. Varaprasad
Sri Chennad Sudhakar Rao
Sri Dadi Veerabhadra Rao
Sri Ibrahim Bin Abdullah Masquati
Smt. Masala Padmaja
Srei Palle Ragunath Reddy
Sri Sidda Raghava Rao

Sri Venkata Siva Reddy Mundla
Sri P. Yadagiri
Sri Yelamanchili Venkata Babu Rajendra Prasad
Sri Revanth Reddy
Sri B. Raghavendra Reddy "

(PAUSE)

The motion was adopted and the Members namedwere suspended from the service of the House for one day.

MR. CHAIRMAN: I request the suspended Members to leave the House.

శ్రీ దాడి వీరభద్ర రావు : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు . ఇది మంచి పద్ధతి కాదు . ప్రతిపక్షం లేకుండా చేయాలనే ఉద్దేశ్యం మంచిది కాదు . ఈ డిక్టేటర్‌షిప్, నియంతృత్వాన్ని ఖండిస్తున్నాను అని తెలియజేస్తున్నాను .

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు పోడియం వద్దకు వచ్చారు ' రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారు . కన్నతల్లులను అవమాన పరిచారు ' అని నినాదాలు చేయసాగారు )

MR. CHAIRMAN: The Members, who are suspended, are requested to leave the House.

( కన్న తల్లులను అవమాన పరిచిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి అని తిరిగి టిడిపి గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు సభనుండి బయటకు వెళ్లా రు )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వారు సరే, వారి పద్ధతులలో వారు చేశారు . మీరు ఆవేదన చెంది సస్పెండ్ చేశారు . We are not disputing.

MR. CHAIRMAN: It is most unpleasant job for me.

SRI PUVVADA NAGESWARA RAO: Not only for you, it is most unpleasant for all of us.

మిస్టర్ ఛైర్మన్ : అందరూ అలా అనుకుంటే కనీసం సభ జరిగేది . కొంతసేపు ప్రొటెస్ట్ చేసిన తరువాత , ప్రొటెస్ట్ ప్రజాస్వామ్యంలో చేయవచ్చు . ప్రొటెస్ట్ దాటి రూల్ బుక్‌ను అతిక్రమించారు అంటే లక్ష్మణరేఖను అతిక్రమించినట్లే ? ఇక రూల్ బుక్ ఎందుకు ?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మా ఆవేదనను వెలిబుచ్చడానికి ఒక్క నిముషం ప్రొటెస్ట్ చేస్తాము . We have given notice from C.P.I., C.P.I. (M) and Democratic Front. మా స్టేట్‌పార్టీ సెక్రటరీలు చాలా కాలంగా ల్యాండ్ ఇస్యూల మీద , ల్యాండ్ రిలేటెడ్ ఇస్యూల మీద పోరాటం చేస్తున్నారు . చాలా పట్టుదలతో ఇక్కడకు వచ్చేప్పుడు కూడా ఉన్నారు . మీకు తెలియదు . గత

మూడు రోజుల నుండి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు . ప్రభుత్వానికి పట్టనట్లుగా చూస్తున్నారు . మాకు ఆవేదన కలుగుతోంది . మేము మొట్టమొటదిరోజే అందరినీ కలిపి ఇస్యూ డిస్కస్ చేయాలంటే అక్కడ చేస్తున్నాము కాబట్టి ఇక్కడ లేదు అన్నారు . అందరినీ కలిపి హౌస్ ప్రాపర్టీగా తీసుకోవాలని అన్నాము . మళ్లీ ఎడ్జర్నమెంట్ ఇచ్చాము . దానిపై మీరు స్పందించలేదు . మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ సక్రమంగా అర్థం చేసుకుని డిస్కస్ చేయడానికి , కోనేరు రంగారావుగారి సిఫారసులు డిస్కస్ చేయడానికి, అందులో మంచి ఉంటే అమలుచేయడానికి , పేదవాడికి న్యాయం చేయడానికి ఏదన్నా ప్రయత్నం జరుగుతుందని ఆశించాము . దురదృష్టం ...........

MR. CHAIRMAN: You have raised the question. That question is printed and circulated. And it is before the Minister.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : 80 రోజుల నుండి పోరాటం అనేక దశలలో చేస్తున్నాము . Now, they are on hunger strike for the last three days. ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు . లా అండ్ ఆర్డరు సమస్య కూడా ఉంది . మీరు ఎలౌచేసి స్ట్రెయిట్‌గా డిస్కషన్ చేస్తే మంచిది అన్నారు . మీరు ఎలౌ చేయలేమని డిసెలౌ చేశారు . మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము . మాపార్టీ ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తుంది .

( సిపి ఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్‌చేశారు )

శ్రీ డి . రామి రెడ్డి : చర్చకు పెట్టండి .

MR. CHAIRMAN: You have to wait until the concerned Minister answers it.

శ్రీ డి రామిరెడ్డి : గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వాకౌట్ చేస్తున్నాను .

( శ్రీ డి . రామిరెడ్డి సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ బి . మోహన్ రెడ్డి : అధ్యక్షా, పంచాయతీరాజ్ ఇంజనీర్లు గత మూడురోజుల నుండి సమ్మె చేస్తున్నారు . తమరిదృష్టికి తేవడానికి క్వశ్చన్ కూడా ఇచ్చాను . వారి సమస్యలు సాల్వ్ చేయాలనీ, చర్చకు పెట్టాలనీ కోరుతున్నాను .

(సిపిఐ పార్టీ గౌరవసభ్యులు తిరిగి సభలో ప్రవేశించారు )

MR. CHAIRMAN: I will look into it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### నాగార్జునసాగర్ కాలువలకు మరమ్మతులు

ప్రశ్న నెం . 41(14)

శ్రీ మహమ్మద్ జానీ – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ నాగార్జునసాగర్ బ్రాంచ్ కాలువలకు మరమ్మతులు చేయబడుతున్న విషయం వాస్తవమేనా ?
ఆ అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ అవునండీ .
ఆ 2007-08 కాలువలు మూసివేసే కాలంలో నాగార్జున సాగర్ బ్రాంచ్ కాలువలకు ఆపివేసిన నిర్వహణ పనులను చేపట్టడమయింది . పనులు జరుగుతున్నాయి .

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, దాదాపు 22 లక్షల ఎకరాల సాగునీటికి సంబంధించి ఎడమకాలువ ద్వారా నల్గొండ, ఖమ్మం, కృష్ణా, వెస్ట్ గోదావరి, కుడికాలువ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 22 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే కాలువల మరమ్మతులు జిల్లా రైతాంగానికి ఉపయోగపడే విషయమని తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఈ కాలువల మరమ్మతులకు ఎంత ఖర్చుచేశారు ? దీనితో ఈ కాలువల సమస్య పరిష్కారం అవుతుందనే మాటలో నాకు విశ్వాసం లేదు . దీనిని పెద్దఎత్తున మోడరనైజేషన్ చేయాలి . లైనింగ్‌చేయాలి . వీటిపై ముఖ్యమంత్రిగారు చెప్పే మాట ఒకటి గుర్తుకు వస్తుంది . మోడరనైజేషన్ కోసం ప్రపంచబ్యాంకు దగ్గర నుండి నిధులు తెచ్చి కుడి, ఎడమ కాలువలను మోడరనైజేషన్ చేసే పథకం ప్రభుత్వం వద్ద ఉందా ? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఈ విషయాలు తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్ పద్మరాజు : అధ్యక్షా, నాలుగురోజుల క్రితం మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు నాగార్జున సాగర్ వద్దకు వెళ్లి పూజలు చేసి రాబోయే రోజులలో ప్రపంచబ్యాంకు నుండి తెచ్చే నిధుల ద్వారా 3500 కోట్లు ఖర్చుచేసి అన్ని విధాలుగా నాగార్జున సాగర్‌ను పూర్తిస్థాయిలో మరమ్మతులు జరుపుతామని చెప్పారు. వృధాగా పోతున్న నీటిని ఎంత పరిమాణంలో ఇతర అవసరాలకు వినియోగించవచ్చు ? తద్వారా రైతాంగానికి ఏ విధంగా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటారని తమద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ కె . దిలీప్‌కుమార్ :ప్రపంచబ్యాంకు నుండి, ఇతర అంతర్జాతీయ సంస్థల నుండి ప్రభుత్వం వేల కోట్లు రూపాయలు సేకరించేందుకు దృష్టి సారించింది అంటున్నారు సంతోషం . మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అక్కడే కాకుండా తెలంగాణా ప్రాజెక్టుల నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక సహాయం ఎక్కడెక్కడ తీసుకుంటారు ? ఆ వివరాలు ఉంటే ఇవ్వండి లేకపోతే తరువాత ఇవ్వండి . ఆధునీకరణ ఎప్పుడు పూర్తి చేస్తారు . మా ఆందోళన కృష్ణా జలాలకు పూజచేయడం బాగానే ఉంది . ఈ జలాలను తెలంగాణా ప్రాంతానికి కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు అనే ఆందోళన మాకు ఉంది . గతంలో కూడా చెప్పాము . మిగులు జలాలు తీసుకునిపోతే సంతోషం . అందరూ సుభిక్షంగా ఉండాలి . నల్గొండ జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే అక్కడ బ్రహ్మాండంగా ఫ్లోరైడ్‌తో ప్రజలు బాధపడుతున్నారు . 200 టిఎంసి సాగునీటి అవసరాలకు, త్రాగునీటి అవసరాలకు కావాలని అడుగుతున్నాము . వేరే ప్రాంతాలకు పోతే అభ్యంతరం

చేయడంలేదు . మిగిలు జలాలు వేస్ట్‌గా సముద్రంలో పోయేకంటే తీసుకుని వాడుకుంటే మంచిదే . నికరజలాలు తీసుకుని పోతున్నారని మా బాధ . తెలంగాణా వాటా ఎంత స్పష్టంగా చెప్పండి . మీ సమగ్ర జలవిధానం ప్రకటించండి . తెలంగాణాకు ఎంత కేటాయించారు అనేది స్పష్టంగా ప్రకటించితే మాకు బాధ ఉండదు . తెలంగాణా వాటా చెప్పండి . వారు ప్రొవోక్ చేశారు . నేను రెస్పాండ్ అయ్యాను .

శ్రీ మహమ్మద్ జానీః అధ్యక్షా, నేను ప్రశ్న వేశాను . కాలువలకు అదనపు ఆయకట్టు రావాలి . మిగులు జలాలు మిగలాలి, ఆయకట్టు పెరగాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను . దానికి ప్రత్యేకించి జవాబు చెప్పమనండి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, బాగా సీరియస్‌గా సమస్యల మీద చర్చించాలనే ఆవేదనతో అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి . మధ్య మధ్యలో ఇలాంటి హాస్యమైన విషయాలు ఉంటే నింపాదిగా చర్చించుకోవచ్చు . ఏ మాట మాట మాట్లాడినా మాకు వేరే ఉద్దేశ్యం లేదు . గౌరవసభ్యులు జానీగారు నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువలకు ఎంత ఖర్చుచేస్తున్నారు అనే విషయం మొదటిప్రశ్న కు అనుబంధ ప్రశగా అడిగారు . ఇప్పటివరకు మొత్తం 882 పనులు రు . 36,1,28,000 లతో ఈ పనులు తాత్కాలిక మరమ్మతులుగా చేపట్టబడినాయి . ఇందులో ఎడమకాలువ మీద 368, కుడికాలువ మీద 514 పనులు, ఎడమకాలువకు రు 15, 95,00,000 లు కుడికాలువకు రు 20,5,00,000 లు ప్రతిపాదించడంం జరిగింది . ఖర్చుపెట్టబడుతోంది . ఇప్పటికి ఎడమకాలువకు 149 పనులు, కుడికాలువకు 254 పనులు మొత్తం 403 పనులు పూర్తి అయ్యాయి . మొన్ననే మెయిన్ కాలువలో నీళ్లు విడుదల చేయడం కూడా జరిగింది .

ఉ.11.20

ఇంకా వివిధ ప్రాంతాలలో జోన్ 1,2,3లలో ఎక్కడయితే మరమత్తులు జరుగుతున్నాయో, నీరు ఆ ప్రాంతాలకు చేరేలోగా మిగతా పనులు పూర్తి అవుతాయి. ఆధునికీకరణ గురించి ప్రశ్న లేవనెత్తారు. ఇది ప్రాజెక్ట్ కట్టినప్పటి నుండి పూర్తి స్థాయిలో వాటిని వాడుకోవడానికి చివరి ఆయకట్టుకు నీరు అందించడానికి వచ్చే సమస్యలు ఉన్నాయో, వాటిని అధిగమించడానికి నీటి లభ్యతను పూర్తి స్థాయిలో వాడుకోవడానికి చివరి ఆయకట్టుకు నీరు అందించే విధంగా, చర్యలు చేపట్టడానికి 50 సంవత్సరాలు ఈ కాలువల పరిస్థితులను ఆధునికీకరించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు తయారుచేసింది. ప్రపంచబ్యాంక్‌కి ఈ నివేదిక పంపించడం, వారు మనం చేపట్టే రు.3,600 కోట్ల ఈ ఆధునికీకరణ కార్యక్రమంలో రు.2,250 కోట్ల ఆర్థిక సహాయం అందించడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. ఇది వచ్చే సంవత్సరం జూన్‌లోగా వారు పూర్తి అనుమతి రావడంతో ఈ సంవత్సరం పనులు ప్రారంభించడానికి ఈ సంవత్సరంలో ఖర్చు పెట్టే డబ్బు తిరిగి ప్రపంచబ్యాంక్ ఇస్తుందనే మాట తెలియచేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమం నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయడం, మొదటి రెండు సంవత్సరాల్లో మట్టి పనులతో మూడు, నాలుగు సంవత్సరాలు ప్రత్యేకంగా స్ట్రక్చర్‌కి సంబంధించిన విషయాలు మిగతా లైనింగ్ పనులు చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక తయారుచేసింది. గౌరవ సభ్యులు పద్మరాజు మాట్లాడుతూ, ఎంత నీరు రిపేరు తరువాత ఇస్తారని అడిగారు. పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరు అందించడానికి మరొక 4 లక్షల గ్యాప్ ఆయకట్టుకు ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహాయం చేపట్టే ఆధునికీకరణ కార్యక్రమాలకు చేయడం జరుగుతుంది. ఈ రిపేర్స్ అయిన తరువాత పూర్తి స్థాయిలో కాలువ

సామర్ధ్యం కుడి, ఎడమ కాలువలకు కేటాయించిన నీరు 132 టియంసి.,ల చొప్పున మొత్తం 264 టియంసి, వాడుకునేందుకు చేపట్టడం జరుగుతుంది. గత రెండు, మూడు సంవత్సరాలనుండి జలాశయం పూర్తి స్థాయిలో ఉండడంవల్ల ఒకటవ పంటకు నీరు ఇవ్వడంకాకుండా, రెండవ పంటకు నీరు ఇవ్వడం జరిగింది. కేటాయింపులకు నీరుకన్నా ఎక్కువ నీరు వాడుకోవడానికి వీలుంటుంది. గౌరవ సభ్యులు దిలీప్‌కుమార్‌గారు తన సహజ ధోరణిలో, సహజ రీతిలో అడిగే ప్రశ్న అడిగారు. తెలంగాణా వాటా ఎంత అన్నారు? నల్గొండ జిల్లాలో 200 టియంసి రావాలని ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయం నాగార్జునసాగర్‌కి వస్తున్న సందర్భంలో తెలంగాణా ప్రాజెక్టులకు ఏమయినా వస్తుందాఅన్నారు? ఏ సమస్య వచ్చినా, తెలంగాణా అనే మాట సహజంగా ఎంత అంటారు? వారి దోరణిలో వారు మాట్లాడారు. నిజాంసాగర్ ఆయకట్టుకిగాని, కాకతీయుల కాలం నాటి రామప్ప, లక్నవరం చెరువుల ఆధునికీకరణ, సింగూరు ప్రాంతాల్లో ఉండే ఆధునికీకరణ, ఆర్‌డిఎస్.,కి, ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం మేరకు ఇన్ని సంవత్సరాల తరువాత ఆధునికీకరణ కార్యక్రమాలు తెలంగాణాలో జరుగుతున్నాయనే విషయం ఈప్రశ్నకు సంబంధం లేకున్నా, చెప్పడం జరిగింది. ఇదేదో మొదటిసారిగా, తెలంగాణా వాటా ఎంత, ఎంతఅని పదే పదే ఈ సభలో, బయట తెలుసుకున్న తరువాత కూడా అడిగే మాట ఏదయితే ఉందో తెలంగాణా ప్రాంతాన్ని ఎవరో నిర్లక్ష్యం చేస్తే, మేము దాని గురించి ప్రస్తావిస్తున్నామనీ, ప్రాధాన్యతను సంతరించుకోవడానికి జరిగే ఆవేదన తప్ప మరొకటి కాదు. నల్గొండ జిల్లా గురించి అడిగారు. శాసనసభలోనూ, పబ్లిక్ సమావేశాల్లో మిగతా సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గత శాసనసభ సమావేశాల్లో ఇదే ప్రశ్న అడిగితే, ఈ ప్రశ్న వారు అడగక ముందే, ఒక నల్గొండ జిల్లాకే 195 టియంసి నీరు ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని చెప్పినా కూడా, ఆ ప్రశ్న వచ్చిన తరువాత మళ్లీ ఈ మండలిలో అదే మాట అని ఏదో నిర్లక్ష్యం చేస్తున్నట్లు మీరు అడిగారు. ఈ ప్రశ్నమొదటిసారి కాదు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాకముందే, శాసనసభలో తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు, డిమాండ్ చేయకముందే, చర్చకు రాకముందే, నేను, మంత్రిగా తెలంగాణా ప్రాంత అంశంతోపాటు నల్గొండ జిల్లా అంశం మీద చాలా స్పష్టంగా సమాధానం అందచేశాను. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు చెప్పాను. దయచేసి ఒకసారి రెఫర్ చేయండి. మళ్లీ అడిగితే చెబుతున్నాను. ఈ ప్రశ్న మళ్లీ వాటా గురించి అడగడం బాగుండదు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నాను. తెలంగాణా వాటా ఎంత? పదేపదే అడుగుతున్నారు. ఇప్పుడు చేపట్టిన 57 ప్రాజెక్టులలో అర్ధాంతరంగా మిగిలినది, ఆలోచనలకు పరిమితమైన ప్రాజెక్ట్‌లు తెలంగాణాలో ఊహించని ప్రాజెక్ట్‌లు ఈ ప్రభుత్వం చేపడుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రాజెక్ట్‌కు ఎంత నీరు వాడుకుంటున్నామనేది, చాలా స్పష్టంగా ప్రాజెక్ట్‌వారీగా ఉంది. అది కూడా వారికి పంపిస్తాను. మరొకసారి చూడండి. కానీ తెలంగాణా వాటా ఎంతఅని అడిగి, వాటా ఇవ్వడంలేదని ప్రచారం చేయవద్దని కోరుతున్నాను. ఇప్పటివరకూ చేస్తున్న కార్యక్రమాలలో తెలంగాణా ప్రాజెక్ట్‌ల మీద అత్యధికంగా, దాదాపు 58 శాతం ఖర్చు పెడుతూ, ఈ నిర్లక్ష్యం కావించబడిన తెలంగాణా ప్రాంతానికి పెద్ద ఎత్తున నీటి వనరులను అందచేసే ప్రయత్నంలో ప్రభుత్వం పని చేస్తుందని ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా, సభాముఖంగా తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ కె. దిలీప్‌కుమార్ః ఆయన నల్గొండ జిల్లాకే 195 టియంసి అన్నారు. దయచేసి వివరాలు ఇవ్వమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః శాసనసభలో అన్నాను. It is on record. I will certainly give to you.

( అంతరాయం )

శ్రీ చుక్కా రామయ్యః నేను సాగర్‌లో ఐదారు సంవత్సరాలు గడిపాను. స్పిల్‌వే ఒవర్‌బకెట్‌తో మొత్తం డామేజ్ అయింది. దానిని ఎప్పుడు బాగు చేస్తారు. ఎవరికి ఇచ్చారు. దానిని బాగుచేయకుంటే ప్రాజెక్ట్‌కి ఏదో ఒక విధమైన ఆపద వచ్చే అవకాశం ఉంది.దీనిని గమనించి ప్రభుత్వం ఏ యుద్ధప్రాతిపదికన చేస్తున్నారో దయచేసి చెప్పాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః స్పిల్‌వే మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం ముందుగా ఆలోచన చేసి టెండర్లు పిలిచిన మాట వాస్తవం. నాలుగుసార్లు టెండర్లు పిలిచినా రానందువల్ల ప్రత్యేకంగా నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. క్రస్ట్ గేట్ ఓపెన్ చేసేముందు కొన్ని పనులు జరిగాయి. మిగతా పనులు క్రస్ట్ గేట్ మూసిన తరువాత జరిగే కార్యక్రమాలు ఉన్నాయి. దీనితోబాటు ఆధునికీకరణ కార్యక్రమంలో భాగంగా, డ్యామ్ సేఫ్టీ మిగతావి తప్పకుండా, శాశ్వత ప్రాతిపదికన చేపట్టే కార్యక్రమాలు చేపడతాము.

శ్రీ చుక్కా రామయ్యయ్యః స్పిల్‌వే బకెట్ మరమత్తులు, రిపేరు కార్యక్రమాలు ఎప్పుడు చేపడతారో చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః నేను, ఈ సంవత్సరం, స్పిల్‌వే బకెట్స్ మరమత్తులు చేపట్టడానికి ఈ సంవత్సరం టెండర్లు పిలిచాము. నాలుగుసార్లు కాంట్రాక్ట్సరాని సందర్భంలో నామినేషన్ మీద ఇచ్చాము. కొంత పని జరిగింది. ఈలోగా గేట్లు ఓపెన్ చేయడంవల్ల పని ఆగింది. గేట్లు పూర్తిగా క్లోజ్ అయిన తరువాత మిగతా పనులు చేపడతామని తెలియచేస్తున్నాను.

ఉ. 11.30

## జంటనగరాలలో విచారణయోగ్య ఉద్దేశ్యపూర్వక నేరాల పెరుగుదల

ప్రశ్న నెం.42(2-సి)

శ్రీ సయ్యద్ అల్లాఫ్ హైదర్ రజ్వీ - గౌ. హోం శాఖా మంత్రి గారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలోను, రాష్ట్రంలోను నేరాలు, విచారణ యోగ్య నేరాలు పెరుగుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ నేరాలలో అట్టి పెరుగుదలకు గల కారణాలు ఏమిటి?

సి) ఈ నేరాలను అదుపు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి)ః**

అ) 1. అవునండీ, హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో 2005 సంవత్సరంలో మొత్తం 15,679 కేసులు నమోదు అయ్యాయి కాగా, 2006 సంవత్సరంలో 16,247 కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుత సంవత్సరంలో జూన్ వరకు 8,154 కేసులు నమోదు అయ్యాయి.

2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2005 లో మొత్తం 1,43,658 కేసులు నమోదు అయ్యాయి. కాగా 2006 సంవత్సరంలో 1,60,825 కేసులు నమోదు అయ్యాయి. 2007 ప్రస్తుత సంవత్సరంలో జూన్ వరకు 83,396 కేసులు నమోదు అయ్యాయి. విచారణ యోగ్య నేరాలలో పెరుగుదల చాలా స్వల్పంగా ఉంది అపరాధాలు, నేరాలలో పెరుగుదల 3 నుండి 6 శాతం మాత్రమే ఉంది.

ఆ) పెరుగుదలకు కారణాలు ఈ కింది విధంగా ఉన్నాయి

1. జనాభా పెరుగుదల.

2 గ్రామాల నుండి నగరాలు, పట్టణాలకు జనాభా వలస.

3 పట్టణీకరణ.

4. నగరాలు, పట్టణాల చుట్టు ప్రక్కల కాలనీల పెరుగుదల

5. అధిక వాహనాల వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుదల.

6. భూ వివాదాలకు సంబంధించిన వివాదాలు.

7. చట్టాల గురించి ప్రజలకు అవగాహన పెరగడం .

ఇ) 1. ఏదేని విచారణ యోగ్య నేరం నమోదయిన వెంటనే సత్వర చర్యను తీసుకోవడమవుతున్నది.

2. ప్రజలలో చైతన్యం కల్పించడానికి, సమస్యాత్మక అంశాలు, నేరాలపై పోలసు అధికారులకు అవగాహన కల్పించడడానికి ఆంధ్ర ప్రదేశ్ పోలీసు అకాడమీ రీజనల్ వర్క్ుషాపులను నిర్వహిస్తున్నది.

3. ప్రత్యేకించి, మహిళలు, బాలల కేసులను పర్యవేక్షించడానికి రాష్ట్రంలో 27 మహిళా పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయి.

4. వ్యవస్థీకృత నేర గ్యాంగుల సమాచారాన్ని నేషనల్ ప్రాజెక్టు వ్యవస్థీకృత నేర నిఘా వ్యవస్థ(ఓసిఐఎస్) ద్వారా ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతున్నది.

5. హైవే పెట్రోలింగు, ప్రొయాక్టివ్ పోలీసింగును పెంచడం జరిగింది.

6. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జీల వద్ద పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను పంపడమయింది.

7. నేరస్తుల గురించి అంతర్గతంగా, అంతర్ రాష్ట్రాల మధ్య సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది.

8. అక్రమ, చట్ట వతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులందరిపై రౌడీషీటులు, హిస్టరీ షీటులను తెరచి, వారిపై నిఘాను పెట్టి వారి గుణగణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం జరుగుతోంది.

9. నేరాలను అరికట్టడానికి , వాహన తనిఖీ, నాకాబంద, రెడ్ అలర్ట్‌ని నిర్వహించడం జరుగుతుంది.

10.నిందితుల కార్యకలాపాలను అరికట్టడానికి ప్రివెంటివ్ అరెస్టులను కూడా అప్పుడప్పుడు చేయడం జరుగుతుంది.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, The Hon'ble Minister for Home has mentioned that there has been an increase about 3 to 6 per cent in the crimes and offences. Now, I would like to give some statistics regarding the offences in 2006 when compared to 2005. There is an increase of about 12% crimes in the State. In City alone the properties worth Rs. 21.75 crores were stolen under different offences.

I feel that the police strength is not good. We can't blame the police. What are the measures being taken to strengthen the Department? the ratio of public and police in other Metros compared to Hyderabad is higher. In Mumbai 2.2% police personnel per thousand people. There is a survey conducted by the Police Commission which says that 700 people, one police man is required. That is the survey undertaken 30 years back. I don't know whether there was any survey carried out thereafter. I feel that for 500 people, one police is required in urban areas. What is the present ratio? I would like to know from the Hon'ble Minister. I would also like toknow about the number of crimes that have taken place in 2007. If we can differentiate this, about 27 Police Stations have registered crimes against women. How many cases were registered this year and how many of them were disposed of and how many charge sheets were filed? As the charge sheets are not being filed in time, the offenders go scot-free. I would like to know, how many cases for 2007 have been registered and what is the ratio between police and people.

శ్రీ టి. శ్రీనివాసులు: అధ్యక్షా, ఈ క్రైమ్ అంటే అపరాధాలు మామూలుగా ఏ పరిస్థితులలో అయినా, ఏ రాష్ట్రాలలో అయినా తగ్గుముఖం పడుతున్నాయని అనడం చాలా పొరపాటు. Crimes always increase. That is because there has been conscious among the people. People are educated. They come forward and give complaints and a lot of legislation is coming through. Literacy contains deterrent classes and cognizable offences are made out. So, nobody can say that crime can be reduced. It is a world phenomena.

I would like to compliment the Hon'ble Minister for giving a graphic account of what are the various ways that can be made for controlling crime, not decreasing crime. The concept should be controlling crime. It should not be decreasing crime. Decreasing crime means, one of the SPs will not simply allow any registration to be done. It can be decreased that way. All 324 cases you make them non-cognizable and make them decreased and there would not be statistics. These are not correct. The best way is, involving the community policing. Community policing is the modern trend. We have to evolve community police so that they can themselves safeguard in their areas and prevent crime.

My experience as Head of the Police for at least four years says that in all the four years, crime has been increasing only. I have never taken pride saying that crime decreases because that is a wrong concept. It will never be reduced. It can only be controlled. My learned friend has just now asked as to the ratio between the police and population. Even there also, all over India, it is hopefully poor. Normally, 500 people require one constable. That is the limit. Now, even for 1000 we don't have one Constable in some places. We can never equate the ratio of population and the ratio of the police force. This is perpetually dis-proportionate and it will continue. The only way that can be done is by encouraging community policing. I am strongly advocating the community policing. It means, people in the area, people in the district will have to be involved in detecting foreigners coming, strangers coming etc., They can even check the terrorists. If the community is not involved, I am afraid, policing will continue to be as it is now.

Thank you.

డా.కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ నేరాలు హై టెక్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న ఈ కాలంలో వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో డిటెన్షన్ స్కిల్స్ మారడానికి, ఆధునీకరించడానికి ఏమైనా ప్రయత్నాలు చేశారా? అటువంటి ఆలోచన ఏమైనా చేస్తున్నారా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నేను నేషనల్ పోలీసు అకాడమీలో గత 10 సంవత్సరాలుగా విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నాను. ఆ అనుభవంతో రెండు మూడు అంశాలను మీ ద్వారా అడుగుతున్నాను.

ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన సిటీలలో కేవలం పోలీసులు ఇచ్చిన స్టాటిస్టిక్స్ ఆధారంగా చేసుకుని ఈ ప్రభుత్వాలు నేర పరిస్థితిపైన అవగాహనకు రాకూడదు. ఎందుకంటే పోలీసు స్టాటిస్టిక్స్ - Police statistics need not necessarily speak the totality about truth. లండన్ లాంటి మహానగరాలలో ఇండిపెండెంట్ సర్వేలు నిర్వహించి నేరాల తీవ్రతను అంచనా కడతారు. అలాగే హైదరాబాదు నగరంలో గానీ, మన రాష్ట్రంలోని ఇతర నగరాలలో ఇండిపెండెంట్ సర్వేలు ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం జరిపించిందా అన్నది నా మొదటి ప్రశ్న.
ఉ.11.40

రెండవది – మంత్రిగారు తన సమాధానంలో కూడా చెప్పారు. వ్యవస్థీకృత సిండికేట్ గ్యాంగులు/Organised crime syndicates , real estate mafia, మాఫియా అనే పదం వాడకపోయినా, వివాదాల ద్వారా అలా వచ్చింది, ముంబాయి మహానగరంలో అనుభవం చూసినప్పుడు, రియల్ ఎస్టేట్ మాఫియా nexus with organised crime syndicates eventually lead to the nexus with terrorism. ఆ రకమైన ప్రమాదం యొక్క తీవ్రత ఏమిటి? మూడు – న్యూయార్క్ లాంటి మహానగరాలలో , పెద్దలు శ్రీనివాసులుగారికి ఖచ్చితంగా తెలిసే ఉంటుంది, ప్యాట్రన్ మోడల్ ను International Police Literature లో అప్రిషియేట్ చేశారు. నేరాలు అనేక రకాలుగా జరుగుతున్నాయి గనుక పోలీసులు అన్నింటి మీద కాన్‌సంట్రేట్ చేయలేరు, అందువల్ల critical areas of concern ను ఐడెంటిఫై చేసి వాటి వల్ల zero tolerance of crime ఉండాలని International Police Literature చెబుతోంది. అందువల్ల హైదరాబాదు నగంలో కూడా ప్రభుత్వ పోలీసు వ్యవస్థ ఏ ఏరియాస్ క్రైమ్‌ను critical areas of crime గా గుర్తించింది? దయచేసి ఈ విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. నాలుగు – శ్రీకాకుళం, విజయనగరం, రూరల్ విశాఖ జిల్లాలలో ఏటా రెండు వేల నుంచి రెండు వేల ఐదు వందల నేరాలు నమోదు అవుతున్నాయి. హైదరాబాదులో ˜కూకట్‌పల్లి, సంజీవరెడ్డి నగర్, యల్.బి. నగర్ , సరూర్ నగర్ తదితర పది హేను పోలీసుస్టేషన్స్‌లో సుమారుగా రెండు వేల నేరాలు నమోదవుతున్నాయి. ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా కమ్యూనిటీ పోలీసింగ్ లో వెల్ఫేర్ అసోసియేషన్స్, కాలనీలను, అపార్ట్‌మెంట్లను, సివిల్ సొసైటీలను ఇన్వాల్వ్ చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్దిష్టమైన చర్యలను వివరించమని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేరాలు పెరుగుతున్న మాట వాస్తవం . దానికి తగ్గట్టుగా పోలీసు వ్యవస్థ లేదు. అంత సంఖ్యలో పోలీసులు లేరు. చాలా తక్కువ సంఖ్యలో వున్నారు. ఏ రేషియోలో చూసినా, జనాభాకు తగ్గట్టుగా పోలీసు వ్యవస్థలో రిక్రూట్‌మెంటు జరగడం లేదు. ఉదాహరణకు – బోధన్‌లో ఈ మధ్య మా టీచర్ ఇంట్లో దొంగలు పడితే, స్టేషన్‌కు ఫోన్ చేస్తే, ఎనిమిది మంది పోలీసులు వచ్చారు, వారి చేతుల్లో కట్టెలున్నాయి. కానీ లోపల దొంగల చేతుల్లో మాత్రం పిస్తోళ్లున్నాయి. పిస్తోలుతో కాలిస్తే టీచర్ తొడకు తగిలింది. ఆ 8 మంది పోలీసులు కట్టెలతో వాళ్లను ఏవిధంగా కంట్రోలు చేస్తారు? కాబట్టి పోలీసు వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా సబ్ ఇన్‌స్పెక్టర్స్ కు , ఇతర పోలీసు అధికారులకు కొత్తకొత్త ఆధునిక ఆయుధాలు సమకూరిస్తే వారి సామర్థ్యం చూపడానికి అవకాశం వుంటుంది. వెపన్స్ సరిగా లేక , పాతకాలం

నాటివి ఇచ్చి ఎదుర్కోమంటే నేరాల పెరుగతాయే తప్ప తగ్గవు. కాబట్టి కొత్తకొత్త వెపన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? తెలియజేయాలని మీద్వారా హోంమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వారివారి అభిప్రాయాలతోబాటు వారి ఆందోళన కూడా వ్యక్తం చేశారు. అనుభవం వున్న గౌరవ సభ్యులు నా సమాధానంలో కొద్ది భాగాన్ని వారే సభకు వివరించినట్లుగా నేను భావిస్తున్నాను. జరుగుతున్న నేరాలను ఎంత ప్రొఫెషనల్గా నిరోధించగలుగుతున్నాం, లేక నివారించగలుగుతున్నా, కంట్రోలు చేయగలుగుతున్నామన్నది పరిశీలించి అది పోలీసుల సామర్థ్యానికి ప్రతీక అనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. పోలీసు శాఖ తరపున నేరాలు అదుపు చేయడానికి తీసుకుంటున్న చర్యలు మీకందరికీ తెలిసిందే. ముఖ్యంగా నేరాలు అరికట్టడానికి, నేరం జరిగిన తర్వాత నేర పరిశోధన చేసి దోషులను గుర్తించడంలో గానీ, గుర్తించిన దోషులను కఠినంగా శిక్షించడంలో గానీ రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా వ్యవహరించి ఆ బాధ్యతలను పోలీసులు పూర్తి చేస్తున్నారు. ఎక్కడా నిర్లక్ష్యమనేది లేదు, మేము చేయవలసిన కార్యక్రమాలు చట్టబద్ధంగా చేస్తున్నాం . కానీ వివిధ రకాల నేర ప్రవృత్తులు వున్న సమాజంలో ఆయా నేరాలను అరికట్టడానికి పోలీసులతోబాటుగా, సమాజం, ఇతర వ్యవస్థలు, సంస్థలు అందరూ క లిసి కృషి చేయవలసిన అవసరం వుందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. మాశాఖకు సంబంధించిన ప్రశ్నలకు మాత్రమే పరిమితమై చెబుతున్నాను. ఎక్కువగా elaborate గా పోకుండా కొద్దిగా నా భావన మాత్రమే చెప్పాను.

ముఖ్యంగా గౌరవ సభ్యులు రేషియో గురించి అడిగారు. నేషనల్ కమిషన్ అడ్వయిజ్ ప్రకారం ఐదు వందల మంది జనాభాకు ఒక పోలీసు ఉండాలి. కానీ ఆంధ్రప్రదేశ్లో 938 మందికి ఒక పోలీసు వున్నాడు. ఇది వాస్తవం . సరే, పోలీసుల సంఖ్యను పెంచడమన్నది ఆర్థికపరమైన విషయం . కమిషన్స్ చాలా నివేదికలు ఇస్తున్నాయి, సలహాలు ఇస్తున్నాయి. అందుకు అనుగుణంగా మార్చుకోవడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలి. రిక్రూట్మెంట్ చేయడం ఆలస్య అవుతున్నా, ఆర్థికపరమైన చిక్కులున్నా, మేము ఇటీవల 25 వేల హోంగార్డులను రిక్రూట్ చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో మరో రెండు వేల మందిని అదనంగా ఈ సిటీలో రిక్రూట్ చేయడానికి అనుమతి ఇచ్చాం . పోలీసు సంఖ్య తక్కువగా ఉన్నందున, ఈ హోంగార్డులకు ట్రెయినింగ్ ఇచ్చి, పోలీసుకు అసిస్ట్ చేసే విధంగా ప్యారా పోలీసింగ్గా ఉపయోగించుకుంటూ నేరాలు కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా నేరాలను ఇండిపెండెంటుగా సర్వే చేయించారా? అని అడిగారు . అటువంటి సర్వే ఇండిపెండెంటుగా చేయలేదు గానీ మా పోలీసు శాఖలోని సిఐడిలో, పోలీసు అకాడమీలో అప్పుడపుడు సమీక్షల ద్వారా , ప్రొఫెషనల్గా మాత్రమే సర్వే చేస్తున్న విషయాలున్నాయి. ఇండిపెండెంటుగా ఇంతవరకు సర్వే చేయించలేదు. అలాగే క్రిటికల్ ఏరియాస్ను గుర్తించడంలో, సెన్సిటివ్ ఏరియాస్, habitual గా జరిగే సంఘటనలు, అటువంటి ఏరియాస్ను మా శాఖ గుర్తించిన వాటిలో కొన్ని వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని, ముందు జాగ్రత్తగా ప్రివెన్షన్ కోసం, లేదా సంఘటన జరిగినపుడు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, ఎంత ఫోర్స్ వుండాలి అనే అంశాలలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుంది. అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం, ఏరియాస్ ఏవి అన్న దానికి సంబంధించి ప్రస్తుతం నాదగ్గర సమాచారం లేదు. ఇంకొక సందర్భంలో ఆ ఏరియాస్ సమాచారం మీకు అందజేస్తాను. నమోదైన కేసులకు సంబంధించి కేవలం పోలీసులు ఇచ్చిన స్టాటిస్టిక్స్ నేరమయ పరిస్థితికి కొలమానం కాకూడదని గౌరవ సభ్యులు చెప్పారు. ఈ మధ్య

కాలంలో ఎటువంటి విజ్ఞప్తి వచ్చినా వెంటనే రిజిస్టర్ చేసుకోమని చెప్పాం, చట్టబద్ధంగా వుంది కూడా, ఇన్‌స్ట్రక్షన్స్ కూడా from time to time. ఇస్తున్నాం కేసులు నమోదు చేసుకుని, ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టి అవి పూర్తి కాకపోతే కేసుల సంఖ్య పెరుగుతూనే వుంటుంది. అసలు సంఖ్య అనేది కాకుండా ఎన్ని పరిశోధించాం, ఎన్నింటిలో దోషులను శిక్షించాం, ఎంతమేరకు శాంతిభద్రతలను కాపాడాం, ఎన్ని సంఘటనలు జరగకుండా నిరోధించాం అన్న విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. అందుకు అవసరమైన విధంగా ఎప్పటికపుడు కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను. గౌరవ సోదరీమణి మాట్లాడుతూ డెటెక్షన్‌లో కొత్త పద్ధతుల గురించి అడిగారు. మారుతున్న నేర ప్రపంచంలో, మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని , వ్యూహాత్మకంగా , ఆధునిక పరిశోధనలు, మెలకులవలు తెలుసుకోవడం పోలీసు శాఖలో నిరంతర ప్రక్రియ . అందులో భాగంగా అకాడమీలో, ఇతర సంస్థలలో, నేషనల్ లెవెల్‌లో ఆధునిక విషయాలను తెలుసుకుని ఆ మేరకు పోలీసులు యాక్ట్ చేస్తారని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా 2007 లో ఎన్ని కేసులు ట్విన్ సిటీస్‌లో నమోదయ్యాయని గౌరవ సభ్యులు అడిగారు. 9156 కేసులు నమోదయ్యాయి.

ఉ.11.50

ప్రతి సంవత్సరం పాపులేషన్ పెరుగుతుంది. ప్రతి సంవత్సరం రెండు శతమో, మూడు శాతమో, నాలుగు శాతమో పెరగడం సహజం. పెరిగితే ఆందోళన చెందవలసిన అవసరం లేదు. సపోస్ 2000-01 సంవత్సరంలో 7.11 శాతం, 2001-02 సంవత్సరంలో 12.82 శాతం పెరిగింది. అంటే శాఖ సరిగ్గా పని చెయ్యడం లేదని అర్థమా లేక ప్రభుత్వం సరిగ్గా పని చెయ్యడం లేదని అర్థమా ఒకసారి గమనించాలి. ఇవ్వాళ 13 శాతం పెరిగింది. 2003లో 6.65 శాతం, 2004 సంవత్సరంలో 2.89 శాతం పెరిగింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే తగ్గిందన్నమాట. 2005 సంవత్సరంలో -1.619 అంటే ఇంకా తగ్గింది. 2006 వ సంవత్సరంలో 12 శాతం పెరిగింది. దీనికి కారణాలు అనేకం ఉంటాయి. 2006 సంవత్సరంలో పంచాయతీ ఎలక్షన్స్, మున్సిపల్ ఎలక్షన్స్ ఇతర ఎలక్షన్స్ జరిగాయి. బజారులో ఇద్దరుముగ్గురు హర్ట్ చేసుకున్నా, పరుష పదం ఉపయోగించుకున్నా కేసు రిజిస్టర్ అవుతుంది. ఆ సంఖ్య పెరిగినట్లు ఉంటుంది. మొత్తం మీద శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయి. అనేక రకాల ఆందోళనలున్న పరిస్థితులలో ప్రభుత్వం చాలా శ్రద్ధతో తమ పనులను పోలీసు శాఖ ద్వారా నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలను కాపడుతుందని, దీనిని అభినందించాలని కోరుతున్నాను. లోపాలున్న మాట వాస్తవం, దానిని సరిచేసుకోవాలి. కొంత ఆందోళన ఉందని ప్రభుత్వం గమనిస్తుంది. వాటిని సరిచేయడానికి సభ్యులు సహకరించాలి. వారు ఆశించిన విధంగా ఈ శాఖను తీర్చిదిద్దడానికి, శాంతిభద్రతలు కాపాడడానికి కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, we are nearing 12'O clock. There is an unanimity in the election of the Deputy Chairman - our colleague Sri Mohd. Jani. He is waiting. There are some important Announcements also to be made.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

All the remaining questions are deemed to have been answered.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అట్లా వద్దు సార్. We will cooperate with you.

MR. CHAIRMAN: Today, the House has a lot of Agenda. Deputy Chairman election is also scheduled today. We can't prolong the Question Hour.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. డీమ్డ్ టు హ్యావ్ బీన్ ఆన్సర్డ్ అని అనొద్దు సార్.

MR. CHAIRMAN: You see. I am calling one by one. I can hear from the Government only.

శ్రీ బి. మోహన్ రెడ్డి: షార్ట్ డిస్కషన్‌కి allow చెయ్యండి.

MR. CHAIRMAN: Question Hour time is over by 11'O clock.

(INTERRUPTIONS)

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, నిజాం షుగర్ మీద క్వశ్చన్ అడిగాము. నార్త్ తెలంగాణాలో ఉన్నటువంటి రైతుల సమస్య సార్. కాబట్టి దాని మీద మాకు ఆన్సర్ కావాలి.

(INTERRUPTIONS)

MR. CHAIRMAN: Please hear me . Everyday you cannot dictate like this.

(INTERRUPTIONS)

## ప్రకటనలు

## 1..ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 23-7-07 తేదీన ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల వివరాలు

MR. CHAIRMAN: I have received the following message from the Hon'ble Speaker of Andhra Pradesh Legislative Assembly. In accordance with the rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills passed by the Andhra Pradesh Legislative Assembly, on 23.07.2007 and signed by me on:

1. The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2007 (LA.Bill No. 10 of 2007).

2. The Andhra Pradesh Propagation of other Religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007 (LA.Bill No. 11 of 2007).

3. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of dis-qualifications (Amendment) Bill, 2007 (LA.Bill No. 12 of 2007).

4. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of dis-qualifications (Second Amendment) Bill, 2007 (LA.Bill No. 13 of 2007).

5. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2007 (LA.Bill No. 14 of 2007).

6. The Andhra Pradesh District Planning Committees (Amendment) Bill, 2007 (LA.Bill No. 15 of 2007).

7. The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2007 (LA.Bill No. 16 of 2007).

8. The Hyderabad Metropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 2007 (LA.Bill No. 17 of 2007).

9. The Andhra Pradesh Cotton Seeds (Regulationof supply, distribution, sale and fixation of sale price) Bill, 2007 (LA.Bill No. 18 of 2007).

10. The Andhra Pradesh Reservation in favour of socially and educationally backward classes of Muslims (Amendment) Bill, 2007 (LA.Bill No. 19 of 2007).

## 2. పైన పేర్కొనబడిన ప్రభుత్వ బిల్లులు 25-7-07 తేదీన శాసనసభలో చర్చించబడుట గురించి

I am to announce to the House that the said Bills will be taken up on Wednesday, the 25th July, 2007). The amendments to the said Bills will be received upto 3.00 PM today, the 24th July, 2007.

## ANNOUNCEMENT TO BE MADE BY THE HON'BLE CHAIRMAN

"Under Rule 10 of the Ad-hoc Rules of procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Council, I have to first read out to the House the names of members who have been duly nominated for the Deputy Chairman together with those of their proposers. They are ...

| Sl.No. | Name of the Candidate | Name of the Proposer |
|---|---|---|
| 1. | Sri Mohammad Jani | Sri B. Kamalakar Rao |
| 2. | Sri Mohammad Jani | Sri R. Venkatarami Reddy |
| 3. | Sri Mohammad Jani | Sri R. Padma Raju |
| 4. | Sri Mohammad Jani | Dr. K. Nageshwar |
| 5. | Sri Mohammad Jani | Sri K.S. Lakshman Rao |
| 6. | Sri Mohammad Jani | Sri Puvvada Nageshwara Rao |
| 7. | Sri Mohammad Jani | Sri Syed Altaf Hyder Razvi |
| 8. | Sri Mohammad Jani | Sri P. Subba Reddy |
| 9. | Sri Mohammad Jani | Sri B. Mohan Reddy |
| 10. | Sri Mohammad Jani | Sri G. Srinivasula Naidu |
| 11. | Sri Mohammad Jani | Sri N. Sesha Reddy |
| 12. | Sri Mohammad Jani | Sri P. Sudhakar Reddy |
| 13. | Sri Mohammad Jani | Sri G. Rudra Raju |
| 14. | Sri Mohammad Jani | Sri S. Indrasain Reddy |
| 15. | Sri Mohammad Jani | Smt. Majji Sarada |
| 16. | Sri Mohammad Jani | Dr. K. Rajya Lakshmi |
| 17. | Sri Mohammad Jani | Sri K. Yadava Reddy |
| 18. | Sri Mohammad Jani | Sri P. Venkata Rao |
| 19 | Sri Mohammad Jani | Sri Ponguleti Sudhakar Reddy |
| 20. | Sri Mohammad Jani | Sri D. Rami Reddy |
| 21. | Sri Mohammad Jani | Sri K. Janardhan Reddy |
| 22. | Sri Mohammad Jani | Sri R. Reddappa Reddy |
| 23. | Sri Mohammad Jani | Sri K. Bapi Raju |
| 24. | Sri Mohammad Jani | Sri M. Manik Rao |
| 25. | Sri Mohammad Jani | Sri K.R. Amos |
| 26. | Sri Mohammad Jani | Sri Dadi Veerabhadra Rao |
| 27. | Sri Mohammad Jani | Dr. Rayapati Srinivas |
| 28. | Sri Mohammad Jani | Sri T. Srinivasulu |
| 29. | Sri Mohammad Jani | Sri P. Govardhan Reddy |
| 30. | Sri Mohammad Jani | Sri Budati Radha Krishnaiah |
| 31 | Sri Mohammad Jani | Smt. Ch. Ganga Bhavani |

I am announce to the House that Sri Mohammad Jani is the only candidate duly nominated and I declare Sri Mohammad Jani to have been duly elected to the office of Deputy Chairman.

I extend my sincere and hearty congratulations to Sri Mohammad Jani for having been elected as a Deputy Chairman.

MR.CHAIRMAN: Now, the House is adjourned for 10 minutes.

(The House then adjourned at 11.55 AM)

(టి విరామానంతరము సభ మధ్యాహ్నం 12.03 నిమిషాలకు ప్రారంభమైనది)
(గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## శాసన పరిషత్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ మహమ్మద్ జానీ గారికి అభినందనలు తెలిపే అంశం గురించి

MR CHAIRMAN :Sri Mohammed Jani was born on 15th January , 1948 in Guntur District. He was elected as Member of Legislative Assembly in 1985 and 1989 from Guntur-1 Assembly Constituency. He served as Whip, Congress LegislatureParty during 1985--89. He worked as the Chairman of Andhra Pradesh Minority Cell in 1987. He was Panel Chairman in Andhra Pradesh Legislative Assembly for four times in 1985--89.. He served as Minister for Sericulture, Commerce and Sugar Industry in 1989--94.

I congratulate him for being n o minated as Dy.Chairman.

వారు మాట్లాడితే కంచు మోగినట్లు కనకం వుంటుంది ఆ కంచు కఠం అధ్యక్షస్థానంలో కూర్చొన్న తరువాత వినలేము. మంచి స్పీకర్ I request him to come and occupy the seat.

( శ్రీ మహమ్మద్ జానీగారిని, శ్రీ కె. రోశయ్యగారు, శ్రీ ఆనం రామనాయణరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, గ్రూపు నాయకులు, అధ్యక్ష స్థానం వద్దకు తీసుకొని వచ్చారు. శ్రీ మహమ్మద్‌జానీగారు అధ్యక్ష స్థానంలో ఆశీనులైనారు)

మిస్టర్ డిప్యూటి చైర్మన్: గౌరవ సభ్యులందరికి, నా మీద విశ్వాసంతో ఏకగ్రీవంగా అన్ని రాజకీయ పక్షాలు కలసి ఎన్నిక చేసినందుకు మీ అందరికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. నేను చివరికి చెబుతాను. పెద్దలు రోశ్యయగారు మాట్లాడుతారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, చాలా కాలంగా పరిచయం ఉన్నటువంటి మంచి చురుకైనటువంటి మిత్రుడు ఇవాళ పెద్ద సభలో డిప్యూటి చైర్మన్‌గా ఆశీనులు కావడం నా లాంటి వారికి సంతోషం కల్గుతుంది. మిమ్ములను అభినందించడానికి ముందుగా శాసన మండలిలో ఉన్నటువంటి వివిధ పార్టీలు, గ్రూపుల నాయకులు, అంత కంటే శాసన మండలి అంటే ఏ గ్రూపుకు, ఏ పార్టీకి చెందని వాళ్లు చాలా మంది వుంటారు. కాబట్టి ప్రతి ఒక సభ్యుడు కూడా మీరు ఏకగ్రీవంగా ఎన్నికకు దోహదపడినటువంటి వారే. 31 నామినేషన్సు వేయడం జరిగింది. బహుశ మిగిలిన స్నేహితులు కూడా సకాలంలో వారికి కూడా నామినేషన్ ఫార్మస్ ఇచ్చి వారిని వేయమంటే తప్పకుండా మొత్తం హౌస్ నామినేషన్ వేసి వుండేవారు. ఇంతటి ఏకగ్రీవ ఎన్నిక మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం వున్నది. శాసన మండలి కార్యక్రమాలు నిర్వహించడంలో మీకు అనుభవం వున్నది. ప్యానల్ చైర్మన్‌గా పనిచేసినటువంటి వారే, మారిన సరిస్థితులకు అనుగుణంగా చాలా సందర్భాలలో నేను అనుకుంటా వుంటా ఇక్కడ హౌస్‌లో కూర్చొని మాట్లాడేటప్పుడు ఇందాక తమ ఎన్నికని ప్రకటించే ముందే మిత్రులు అనేకమంది

అనేక సమస్యలు గురించి ప్రస్తావన చేశారు. నేను అప్పుడు ఇంటర్‌వీన్ అయి చెప్పాలని నాకు అనిపించింది. చైర్మన్‌గారి చాంబర్‌లో కూర్చొని మనం పదిమందిమి మాట్లాడుకొని టైమ్ ఫిక్స్ చేసుకొని టైమ్ ఎడ్‌హెర్ అయితే చాలా బిజనె స్‌ని ట్రాన్‌జాక్షన్ చేయడానికి వీలు వుంటుంది. ప్రజాస్వామ్యంలో అది మంచి సాంప్రదాయం . ఏ ఒక్క సభ్యుడు ఒక సమస్యను ప్రస్తావించినా ఒక్కరే కదా ఇది ప్రధానమైన అంశం కాదు అని చులకన భావన ఉండకూడదు. తప్పనిసరిగా మనకు వున్న లిమిట్ టైమ్‌లో వీలైనన్ని అంశాలను సభలో ప్రస్తావన చేసుకొనేందుకు మనం చేసుకొనే ఏర్పాటు మీద ఆధారపడివుంటుంది. దయచేసి అందరికి మనవిచేస్తున్నాను, చైర్మన్‌గారి చాంబరలో కూర్చొండి మనకు ఉన్న టైమ్ ఏమిటి, ఎట్లా చేసుకోవాలి, దేనికి ఎంత టైమ్ కేటాయించాలి అని నిర్ణయం చేసుకుంటే బాగుంటుంది.

ఇక మిత్రులు జానీగారి గురించి ఇప్పుడే చైర్మన్‌గారు చెప్పారు. గుంటూరు రాజకీయాలకు పెట్టింది పేరు, గుంటూరు 1 నియోజకవర్గంలో హేమా, హేమీలు, ఉద్దండులు అయినటువంటి ఎందరో ఉన్నారు. వారి కోవలో చూస్తే జానీగారు స్వాతంత్ర్యం రాకముందు పుట్టిన వాడు కాదు. దేశానికి స్వాతంత్ర్యయం వచ్చిన తరువాత 1948లో జన్మించినాడు. అతను మిత్రులందరికి తెలుసు, శాసన సభలో జానీగారి ప్రసంగం ఆక్తిదాయకంగా చాలా మందికి వుంటుంది. కొంతమంది కఠోరంగా వుంటుంది. సహజం ఏదైనా ఒక విషయాన్ని ప్రస్తావన చేసేటప్పుడు స్పష్టీకరణ హెచ్చుగా వున్నప్పుడు అలాంటి అవకాశాలు వుంటాయి. ఏమైనా కాని నేను కోరుకొనేది చక్రపాణిగారు చైర్మన్‌గా మీరు డెప్యూటి చైర్మన్‌గా ఇరువరి కనుసన్నులలో కూడా లెజిస్టేటివ్ కౌన్సిల్ ఉదాత్తమైన రీతిలో చర్చలు జరగాలి. నేను మొట్టమొదట నుంచి కౌన్సిల్ పునరుద్దరణ అయినప్పుడు నుంచి చెబుతున్నాను. మనం కొత్తగా సాంప్రదాయలు పెడదాము, లేనివి ఎక్కడ నుంచో తెచ్చిపెట్టడం కాదు, ఉన్నటువంటి ఇటీవల కనుమరుగైపోయినాయి ఆ సాంప్రదాయలు తిరిగి పునరుద్దరించుకుందాము. ఒక ఆదర్శవంతంగా సభను నడుపుకుందాము అనేది పదే, పదే నేను చేస్తునటువంటి విజ్ఞాపన. మరొకసారి ఈ సందర్భంలో చేస్తూ డిప్యూటి చైర్మన్‌గా మీ పదవి కాలం శుభప్రదమైన శాసన మండలికి వన్నే తెచ్చే రకంగా ఉండాలని నేను మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, చాలా సంతోషకరమైన రోజు, మన శాసన మండలి పునరుద్దరింపబడి మూడు నెలలు చైర్మన్‌గారు ఒక్కరే సభా కార్యక్రమం నడుపుకుంటూ వచ్చాము. పెద్ద సెషన్ జరగకపోయినా ఉన్న మేరకు వారు ఒక్కరే ఈ బాధ్యతను నిర్వహిస్తూ వచ్చారు. ఈ ఎగువ సభలో డెప్యూటి చైర్మన్‌గా చక్రపాణిగారు, పాంచజన్యం గారు, ముఖసిర్‌షా చేశారు. చాలా ఉదాత్త మైన సాంప్రదాయాలను పాటించి మన శాసన మండలి చరిత్రలో మిగిలిపోయారు. రోశయ్యగారు చెప్పినట్టు ఇప్పుడు కొత్తగా పునరుద్దరింపబడిన మండలి, ఇది ఉండాలా? వద్దా? అవసరమా? లేదా? దీనికి ఉనికి ఏమిటి అనేది చర్చించబడుతున్నటువంటి సమయంలో సంకుచితమైన రాజకీయాలు అడ్డదిడ్డంగా నడుస్తు న్నటువంటి కొన్ని సందర్భాలలో అయినా సరే, 31 నామినేషన్సు బహుశ ఎంటైర్ హౌస్ మైనస్ 3, 87 నామినేషన్సు వేసేవాళ్లమే, అందుకని ఉన్న పార్టీలు ఇంతమంది వ్యక్తులు, శక్తులు, అందరు కలసి మీ అభ్యర్థిత్వాన్ని డెప్యూటి చైర్మన్‌గా ఫైల్ అవడంలో ఈ పదవియొక్క ఔన్నత్యాన్ని మీరు కాపాడుతారని విశ్వాసం సభ్యులందరికి కల్గింది.

మ.12.10

ముఖ్యంగా నా లాంటివాడికి మీతో కలిసి పని చేసే అవకాశం కలిగింది. శాసనసభలో కొంతకాలం, అట్లాగే బయట రాజకీయాలలో కొంత కాలం కలిసి ఉన్నాం. అనేక ప్రాంతాలు కలిసి తిరిగాము. మీరు గుంటూరు నుంచి ఎన్నికైన టైములో ఆ సభలో మనం కలిసి ఉన్నాం. మీరు మాట్లాడిన ప్రతి దానిలో స్పష్టత ఉంటుంది. నాకు నచ్చేది, స్పష్టతే కాకుండా మీరు కార్మిక వర్గ పక్షపాతి. మీరు ట్రేడ్ యూనియన్ లీడర్. I know it. కాంగ్రెసు పాలిటిక్సుతో బాటు ఈ కార్మికవర్గ ప్రయోజనాలను కూడా మీరు కాపాడటానికి మీ జీవితకాలంలో విలువైన కాలాన్ని ఉపయోగించారు. ఇప్పుడున్న దేశ రాజకీయ పరిస్థితులలో కూడా, మిశ్రమ ప్రభుత్వాలలో, అవి ఇక్కడ లేకపోయినా, దేశం అంతటా నడుస్తున్నాయి. అనివార్యంగా ఒక పార్టీకి మరో పార్టీ ఏదో ఒక సందర్భంలో సహకారం ఇచ్చే పరిస్థితి, తీసుకునే పరిస్థితి ఉంటోంది. కొత్త కొత్త సాంప్రదాయాలు నెలకొల్పి, ఉన్నత సాంప్రదాయాలను నెలకొల్పి హౌసును నడిపించడానికి, స్టాల్ చేయడానికి కాదు, ఒకవేళ ఏదైనా ఇంపార్టెంటు ఇష్యూ ఉంటే ఐదు పది నిమిషాలు హౌస్ అటెన్షన్, ప్రజల అటెన్షన్ తీసుకోడానికి ప్రయత్నం చేసినప్పటికీ, అల్టిమేట్‌గా our goal is to run the House and transact the business. దీనితోబాటు ప్రజల సమస్యలన్నీ చర్చించడానికి అవకాశం కల్పించాలని, మీకు మా ప్రతిపక్షాల వైపు నుంచి, మా పార్టీ వైపు నుంచి పూర్తి కోఆపరేషన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాము. మీరు ఈ పదవిలో మరింత ఔన్నత్యాన్ని పొంది, ఉన్నత సాంప్రదాయాలను కాపాడటానికి, అది ప్రతిపక్షమైనా పాలకపక్షమైనా, లేక ఏ పక్షమూ లేని వాళ్లయినా, సమయాన్ని ఇచ్చి వారి ఆవేదన వినడానికి అవకాశం కల్పించాలని, మంచి పేరు ప్రతిష్టలను సంపాదించుకోవాలని, మీ నాయకత్వంలో మేము ముందుకు నడవాలని పదే పదే కోరుకుంటూ, మీకు ఈ గౌరవం దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది. మీకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మా పిడిఎఫ్ తరపున మనసారా అభినందిస్తున్నాను. మీతో నాకు పూర్వ పరిచయం లేకపోయినా ఈ శాసన మండలికి వచ్చేక కలిగిన పరిచయాన్ని పురస్కరించుకుని, అందరితో మీరు కలుపుగోలుగా ఉండటం, చర్చల సందర్భంగా చాలా స్పష్టంగా మాట్లాడటం చాలా ఆనందం గా ఉంది. భవిష్యత్తులో ఈ శాసన మండలి సమావేశాలు చాలా హుందాగా నడిపించడానికి మీరు ప్రయత్నిస్తారని, ప్రతిపక్షాలకు వీలైనంత ఎక్కువ అవకాశం ఇస్తారని, ఎందుకంటే, ఎక్కువ అంశాల మీద ఫోకస్ చేయడానికి మాకు తక్కువ సంఖ్య ఉన్నప్పటికీ మాకు అవకాశం ఇస్తేనే ప్రజాస్వామ్యం రాణిస్తుంది. ఆ రకంగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ రోజు మీరు ఏకగ్రీవంగా 30 మంది సభ్యుల సపోర్టుతో అధికారపక్షం, ప్రతిపక్షాలు అందరి సహకారంతో ఎన్నికైనందుకు నేను మిమ్మల్ని మనసారా అభినందిస్తున్నాను. 1989లో మీ పరిచయం కలిగింది. అప్పుడే నేను కొత్తగా శాసన సభ్యురాలిగా సభలో అడుగుపెట్టాను. ఆ రోజు మీరు సిఎల్‌పి ఆఫీసులో నన్ను 'అమ్మా బాగున్నారా? నాన్నగారు బాగున్నారా ' అంటూ ఆప్యాయంగా పలకరించారు. అప్పుడు నేను పక్కనున్న వారిని ఈయన ఎవరని అడిగితే చెప్పారు, వారు జానీగారు, గుంటూరు అని. అప్పటి నుంచి ఎంతో ఆప్యాయంగా అమ్మా అని పలకరించినపుడల్లా చాలా సంతోషం కలుగుతుంది.

మీరు షుగర్ మినిస్టరుగా ఉన్నపుడు చెరుకుకు సంబంధించి చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ మా చంద్రగిరి నియోజకవర్గంలో  షుగర్ కౌన్సిలింగ్‌కు కొత్త ఛైర్మన్ పేర్లు ఇచ్చినపుడు నాకు 5గురు ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా ఇచ్చినప్పటికీ, మీరు నన్ను సపోర్టు చేసి, మహిళగా నాకు గౌరవం ఇచ్చినందుకు నాకు చాలా సంతోషం కలిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను.  ఎందుకంటే మీకు మహిళల యెడల ఉన్న గౌరవం, నాకు ఇచ్చిన గౌరవం నేనెన్నడూ మరిచిపోలేదు.  అందుకే, ఈ డెప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైనందుకు మనసారా మహిళల తరఫున అభినందించదలచుకున్నాను.

అదే విధంగా మీ శక్తికి ఈ పదవి చాలా చిన్నది.  అయినప్పటికీ ఈ పదవిని ఎంతో గొప్పగా నిర్వర్తించగలరని, ఈ ఎగువ సభకు మంచి ప్రతిష్ట తీసుకురాగలరని ఆశిస్తూ ఈ చిన్న పరిచయాన్ని, ఈ విధంగా తమతో పంచుకోవాలని ఈ అవకాశం తీసుకున్నాను.  అందుకు మీకు, సభకు ధన్యవాదాలు.

శ్రీ పాలడుగు వెంకట్రావు :  అధ్యక్షా, నిన్నటి దాకా మీరు, నేను కలిసి ఉన్న సభ్యులం.  అట్లాగే ఈ అసెంబ్లీలో, కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో  అనేక సంవత్సరాల పాటు కలిసి పనిచేసే అదృష్టం కలిగింది.  కాని ఇప్పుడు మీరు అధ్యక్ష పీఠంలోకి వచ్చారు.  ముఖ్యంగా డెప్యూటి ఛైర్మన్ అని అనలేను, ఎవరు అధ్యక్ష పీఠంలో కూర్చున్నా అధ్యక్షులుగా వారిని అందరూ గౌరవించవలసిందే.  ఈ సందర్భంగా రెండు విషయాలు మనవి చేయాలి.  మీరు నాకు తెలిసినంత వరకూ మతాన్ని గౌరవిస్తూనే లౌకిక రాజ్యాన్ని కోరుకునే నాయకులని నాకు తెలుసు.  అందరికీ జానీగానే కనిపించవచ్చు గానీ నాకు ఎప్పుడు కలిసినా సెక్యులర్ రాజ్యాంగాన్ని మనసా వాచా కర్మణా కోరుకునే మిత్రుడిగా మీ భావాలు అనేకసార్లు కారులో కలిసి ప్రయాణం చేస్తున్నపుడు, అనేక సందర్భాలలో మాట్లాడుకున్నాము.  ఈ దేశంలో ఈవేళ మతాలు, కులాలతో మారణకాండ సాగుతోంది.  దీనికి ఎక్కడో ఒక చోట జ్ఞానోదయం కావలసిన అవసరం ఉంది.  దీనికి మీ ఎన్నిక పునాదిగా ఈ దేశంలో వారి వారి మతాల్ని పోషించుకుంటూ సెక్యులర్ వ్యవస్థను రాజకీయ నాయకులు పాటించవలసిన అవసరం ఉంది.

రెండవది, ఈ సభలు రాను రాను క్షీణిస్తున్నాయి.  సభ్యులుగా అంతమంది ఉంటే ఉండవచ్చును గానీ, ఈ సభ యొక్క విలువ ప్రజలపరంగా చూస్తే అది పార్లమెంటు కావచ్చు, రాజ్యసభ కావచ్చు, అసెంబ్లీ కావచ్చు.  భారతదేశంలో అన్ని చోట్ల, అన్ని సభల యొక్క ఔన్నత్యం రోజు రోజుకూ క్షీణిస్తోంది.  ఈ క్షీణదశ ఈ దేశానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకారి.  దీనిని అప్‌హోల్డు  చేయవలసిన బాధ్యత  అందరి మీద ఉంది.  ఒక్కరి మీద కాదు.  ఈ సభలో రాజకీయాలు చేసుకుందామంటే అది వేరే విషయం.  లేదూ, ప్రజల అవసరాలను, ప్రజల మనోభావాలను ప్రతిబింబించేలా చేయాలనుకోవడం ఆ ధోరణి వేరు.  కాని ఇప్పుడు వస్తున్న ధోరణులు ఈ సభలను రాజకీయాల కోసం వాడుకునే పరిస్థితి వుంది.  ఇవి దేశానికి ప్రమాదకర సూచనలని నా బాధ.

అలాగే మీకు కవిత్వం మీద మమకారం ఉంది.  అది చాలా మందికి తెలియకపోవచ్చును.  నేనొకసారి ఒక కేసట్టును వినిపించాను.  తర్వాత నాకు అదే పాటతో మీరు వెల్‌కం చేశారు.  ఒకసారి విన్నాక అది ఎట్లా గుర్తుంచుకున్నారని నేను అడిగేను.  నాకు పాటల మీద మమకారం ఉందని, ఒకసారి ఏ కేసట్టు విన్నా మంచి భావాలు నా మనసుకు నాటుతాయి అని మీరు చెప్పడం జరిగింది.

మ.12.20

అధ్యక్షా, మీకు ఒక బలహీనత వుంది. ఆ బలహీనత గురించి ఒక మిత్రుడిగా మాట్లాడుతున్నాను. మీ క్షేమాన్ని కోరి మాట్లాడుతున్నాను. ముఖ్యంగా ఢిల్లీలో పార్లమెంట్‌లో దాస్ మున్షీ గారు చాలా సీరియస్‌గా స్మోకింగ్ మీద చెప్పడం జరిగింది. మీ ఆరోగ్యం గురించి మాట్లాడుతున్నాను. మీ ఆరోగ్యమే మాకు ముఖ్యం కాబట్టి, మీ కుటుంబానికి కూడా ముఖ్యం కాబట్టి మీరు సేవలు చేయాలనుకున్న సంఘానికి కూడా అవసరం కాబట్టి చెబుతున్నాను. డబ్బులు లేకపోయినా డబ్బులు వున్న వారిని సవాలు చేసి సమాజంలో తిరగవచ్చు. కాని ఆరోగ్యం లేకపోతే మంచాన పడి బాధ పడుతూ సమాజాన్ని చూస్తూ బ్రతకాలి. ఈ సమాజాన్ని బాధపడుతూ చూసే దశ వుండనే కూడదని నా భావన.

అధ్యక్షా, ఈరోజున మీరు నిర్ణయం తీసుకుంటారో లేదో నాకు తెలియదు కాని, పార్టీ లీడర్‌గా మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఇచ్చిన సదవకాశాన్ని, ఈ సభ ఇచ్చిన సదవకాశాన్ని ఉపయోగించుకుని, అటు కాంగ్రెస్ ప్రభుత్వానికీ, ఇటు సభ్యులకూ, మీ ఆరోగ్యానికీ సేవ చేస్తారని కోరుకుంటున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ప్రజాస్వామిక వ్యవస్థలో శాసన మండలి లేక శాసన సభను ప్రజలు పవిత్ర స్థలాలుగా చూస్తారు. ఆ పవిత్ర స్థలాలకు అధ్యక్షత వహించే అవకాశం మీకు దొరికినందుకు మా గ్రూప్ వైపు నుంచి మీకు మరొకసారి అభినందనలు తెలుపుతున్నాను. స్వతహాగా మీరు కాంగ్రెస్ పార్టీలో చాలా అనుభవం కలిగిన కార్యకర్త. ప్రజా ఉద్యమాలలో పెరిగిన వారు. ప్రజా నాడి తెలిసిన మనిషి. తోటి కార్యకర్తలను ఎట్లా చూస్తారో అదే విధంగా మమ్మల్ని కూడా చూస్తారని నేను నమ్ముతున్నాను.

రెండో విషయం ఏమిటంటే, మీరు మైనారిటీ వర్గం నుంచి వచ్చిన వారు. మైనారిటీ నుంచి వచ్చిన వారికి వివక్షత అనేది ఎట్లా వుంటుందో తెలుసు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఎవరినైనా నెగ్లెక్ట్ చేసినట్లయితే దాని పరిణామాలు ఎలా వుంటాయో మీకు బాగా తెలుసు. అదే విధంగా ప్రతిపక్షం కూడా చాలా మైనారిటీ వర్గం . టీచర్స్ అంటే చాలా చిన్న వర్గము. కాని మైనారిటీ వర్గాన్ని కాపాడడమే స్పీకరు యొక్క ప్రధానమైన లక్ష్యమని నేను అనుకుంటాను. ప్రజా వాణిని మీ ముందుకు తీసుకురావలసి వుంటుంది. మెజారిటీ వారు మైనారిటీని ఎంత భరిస్తారో, ప్రజాస్వామ్యం అంత వర్ధిల్లుతుందని మనవి చేస్తున్నాను.

కాబట్టి మీ చూపు ఇటు వైపు ఎక్కువగా వుండాలి కాని అటు వైపు కాదని మనవి చేస్తున్నాను. స్పీకర్ యొక్క ఐ క్యాచ్ చేయడం కూడా అదృష్టం. కాబట్టే నేను ఇటు వైపు కూర్చున్నానని మనవి చేస్తున్నాను. మన దేశంలో చాలా ప్రతిష్టాత్మకమైన స్పీకర్లను మనకు పార్లమెంట్ అందించిందని మరచిపోవద్దు. మావలంకార్, అనంతశయన అయ్యంగార్ వంటి వారు పైకి ఎట్లా వచ్చారంటే ప్రతిపక్షాన్ని ఎంకరేజ్ చేసి పైకి వచ్చారు. దయచేసి మీరు మా మీద ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాలని నేను ప్రార్థిస్తున్నాను. యధార్థంగా డెప్యూటీ చైర్మన్ పోస్టు ప్రతిపక్షానికి ఇవ్వవలసింది కాని, మిమ్మల్ని అక్కడ కూర్చున్న మా మనిషిగా చూసాము కాబట్టి మిమ్మల్ని మా ప్రతిపక్ష మనిషిగానే చూసి అభినందిస్తున్నాను.

శ్రీ కనుమూరి బాపిరాజు : అధ్యక్షా, నాకు ఈవాళ అందరితోబాటు చాలా సుదినం . ప్రత్యేకంగా నేను అనను. ఎందుకంటే ఇది యునానిమస్ ఎలక్షన్. తమరు డెప్యూటి చైర్మన్ కావడం చాలా శుభసూచన. ఎంతో కాలంగా ఎదురు చూసిన కౌన్సిల్ రావడం మీరు యునానిమస్‌గా ఎన్నిక కావడం జరిగింది. మీరు ఈ పోస్టు గురించి ప్రప్రథమంగా బయటకు వచ్చినపుడు మీరు బాధ పడడం, ఏదో పొలిటికల్‌గా యాక్టివ్‌గా వుండే మనిషి, పోరాటపరంగా కసి వుండే మనిషి, నిర్మొహమాటంగా తాను నమ్మినదానిని మాట్లాడే మనిషి, ఈనాడు అందులో కూర్చుని బందీ అయిపోతారనే భావనను వెలిబుచ్చిన విషయాన్ని కూడా పత్రికలలో చూసాము.

ఏమైనా అందరూ మాట్లాడడం, అందరి కంటే మీరు తక్కువ మాట్లాడడం, కుర్చీలో కూర్చునపుడు అసలు మాట్లాడకుండా బహు తక్కువగా, వర్డ్స్ తప్ప సెన్‌టెన్సెస్ మాట్లాడకుండా మమ్మల్ని అందరినీ ఆకర్షించి, ఆశీర్వదించి, ఈ పార్టీ, ఆ పార్టీ అనకుండా సభ్యులందరి గౌరవాన్ని కాపాడడానికి వచ్చారనే భావనతో, ఆ రకంగా పనిచేస్తారని ఆశించడంలో సందేహం లేదు. ఆ పూర్తి నమ్మకం నాకు వుంది.

తొలిసారిగా మా మేనమామ జి.ఎస్.రాజు గారు 1958లో శాసన మండలి డెప్యూటి చైర్మన్‌గా చేయడం జరిగింది. అప్పుడు నాకు 10 సంవత్సరాల వయసు. సంజీవరెడ్డి గారు వంటి నాయకులు కౌన్సిల్ బయట మాట్లాడుకుంటూ వెళుతూ వుంటే చూసే భాగ్యం నాకు కలిగింది. మీతో నా భాగ్యం చాలా ఎక్కువ. శాసన సభలో చీఫ్ విప్‌గా ఆ నాడు బాగారెడ్డి గారి ఆధ్వర్యంలో నా సహచరులుగా తమరు, శ్రీపాదరావు గారు విప్స్‌గా నాకు ఎంతో అండగా వుండేవారు. మా ముగ్గురునీ బాగారెడ్డి గారు ఎంతో ముద్దుగా పిలిచేవారు. రాజుగారు, అయ్యగారు, మియాగారు అని ఎంతో ప్రేమతో పిలిచే వారు. మాకు ఏమీ భేద భావం లేకుండా ఒక మాట అనుకుని శాసన సభను చక్కగా నడిపించుకుంటూ వచ్చే వారం . మీరు ఇచ్చిన సహకారానికి కృతజ్ఞతలు. అది కాకుండా మా పాలడుగు వెంకట్రావు చాలా పెద్ద హృదయంతో చెప్పారు. అతను ఫైట్ చేస్తాడు కాని, ఇటువంటి సలహాలు ఇచ్చే అలవాటు పెద్దగా లేదు నాకున్న అనుభవంలో.

ఆ ఫైట్స్ కూడా చాలా సౌమ్యంగా చేస్తారు. సిగరెట్లను మానుకోమని మీకు సలహా ఇచ్చారు. మీకు గుర్తుండే వుంటుంది, మిమ్మల్ని కంగ్రాట్యులేట్ చేసినపుడు జేబులోంచి సిగరెట్ పెట్టె తీసేసి కూర్చీలో కూర్చోమని చెప్పాను. ఇది నేను వారిపై వున్న ప్రేమతో చెబుతున్నాను, పది మందికీ వారు ఇంకా సేవ చేయాలనే ఆలోచనతోనే తప్ప మరొకటి కాదు. తప్పనిసరిగా ఈ శాసన సభ హాలు దాటిన తరువాత సిగరెట్ పెట్టె బయట పడేస్తారనే నమ్మకం మాకుంది. ఎందుకంటే సలహా ఇవ్వడం పెద్ద కష్టం కాదని మీరు అనుకోవచ్చు. నేను రోజుకు 10 ప్యాకెట్స్ కాల్చేవాడిని. మానేసాను కాబట్టి సలహా ఇవ్వడానికి సరిపోతాను.

ఏమైనా మాకు మీ మీద పూర్తి నమ్మకం వుంది. మీరు డెప్యూటి చైర్మన్‌గా అందరి యొక్క మన్ననలను సంపూర్ణంగా పొందగలరు. నాది ఓవర్ కాన్ఫిడెన్స్ కాదు. మనిషి ఇంకొక మనిషిని గౌరవించనపుడు, ఆవేశంలో ఒక వ్యక్తిని ధూషిస్తే కూడా క్షమిస్తాడు కాని, సమాజం ఒక వ్యక్తిని గౌరవించినపుడు, ఆ వ్యక్తికి ఆ గౌరవం లేనపుడు, మన అసెస్‌మెంట్ తప్పని తేలినపుడు మనల్ని క్షమించరు. నేను నిండు మనసుతో, సభాముఖంగా ఈ గౌరవాన్ని మీరు కాపాడతారని, మీ వెనుక మేము వుంటామని, ఈ శాసన మండలికి అపూర్వమైన గౌరవం ఇస్తారని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, మిమ్మల్ని ' అధ్యక్షా ' అని సంబోధించే అవకాశం మాకు వస్తుందని అనుకోలేదు.

మ. 12.30

ఈ రోజు అధ్యక్ష స్థానాన్ని మీరు అలంకరించి, ఈ సభని నడిపించే అవకాశం మీకు లభించినందుకు నేను ఆనందిస్తున్నాను. మీకున్న అనుభవానికి, మీరు చేసిన సేవలకు ఇది తగునా అన్న డీటేల్స్‌లోకి నేను వెళ్లడం లేదు. బాపిరాజు గారు ఒక మాట చెప్పారు. బాగారెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు మీరు, శ్రీపాదరావు గారు, బాపిరాజు గారు విప్స్‌గా ఉన్నారని, మిమ్మల్ని వారు ఏ రకంగా సంభోధించారో వారు చెప్పారు. ఆ రోజు ఆపోజిషన్‌లో ఉన్నా కీలకమైన బాధ్యత ఉండేది. 41 మంది మంత్రులు నేడు ఉన్నా, డెప్యూటీ ఛైర్మన్ మాత్రం ఒక్కరే ఉంటారు. ఛైర్మన్‌గా కూడా ఒక్కరే ఉంటారు. మీరు మంత్రి గా కూడా పని చేశారు. ఇంకా ఉజ్వలమైన భవిష్యత్తు మీకు ఉంది. ఇంకా చాలా ఎదిగే అవకాశం ఉంది. అందులోనూ మైనారిటీ వర్గానికి చెందిన వారు. మీ జీవితంలో, మీ చరిత్రలో ఇది ఒక అధ్యాయంగా అవకాశం లభించింది. మీకున్న అనుభవం అపారమైనది. గత 20 సంవత్సరాలుగా మీకు నాతో ఉన్న సన్నిహిత్యంతో మన మిద్దరం ఆర్గనైజేషన్‌లో పనిచేసిన తీరు మరువలేనిది. నేను పార్టీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు, మీరు స్పోక్స్‌మెన్‌గా ఉండి, అందించిన సహాయం, అంతే కాకుండా మైనారిటీ వర్గాలను ఒకే తాటిపైకి తేవడంలో పార్టీ పరంగా మీరు చేసిన సహాయాన్ని నేను ఎన్నడూ మరువలేను. మీ ఎదుగుదల కాంక్షించే వ్యక్తిగా ఈ అవకాశం వచ్చినందుకు దాన్నీ మీరు వినియోగించుకొని బ్రహ్మాండమైన పేరు తెచ్చుకొంటారన్న విశ్వాసం ఉంది. ఎందుకంటే మీకు ఆ సమర్థత ఉంది. యునానిమస్‌గా ఎలక్ట్ కావడమనేది గొప్ప విశేషం కాదు. రోశయ్య గారు మాట్లాడతారో లేదో కానీ మహేశ్వరరావు గారు మాట్లాడుతూ, 31 నామినేషన్స్ అంటే నేను భయపడ్డాను. 31 sets of nominations were filed in your favour. పెద్దలు ఏమీ అనుకోకపోతే. 31 sets of nominations in a House of 87 Members అంటే అది మామూలు విషయం కాదు. చెప్పేది చాలా ఉంది. మిత్రునిగా, సహచరునిగా ఒకే వయస్సుకి చెందిన వానిగా ప్రధానంగా వెల్ విషర్‌గా కొన్ని విషయాలు చెపుతాను. కోపం వచ్చినవప్పుడు మనిషి సమర్థత దెబ్బతింటుంది. ఆ సమయంలో ఎంతటి సమర్థవంతుడైనా తప్పు చేస్తాడు. చాలా మందికి మీ సమర్థత గురించి తెలియకపోవచ్చు. కానీ మీ కోపం చూసి ఉంటారు. కోపం అని నేను డైరెక్టుగా అనను. కానీ మీరు నమ్ముకొన్న అంశాన్ని ప్రస్థావించడంలో, దానిని సాధించడంలో ఏ తీవ్రతతో స్పందిస్తారో అది హర్షణీయమైనప్పటికీ, ఆ స్థానంలో కొంచెం మీరు సాధారణంగా ఉండాల్సి ఉంటుందన్నది నా అభిప్రాయం. కొన్ని సందర్భాలో కొన్ని అంశాలను సెటిల్ చేయడానికి, అందరితో మాట్లాడి సమన్వయం చేయడానికి పార్టీల బాధ్యతను నిర్వహించినప్పుడు ఏ రకమైన వ్యవహారం నిర్వహించారో అదే స్టైల్‌తో ఇక్కడ పనిచేస్తే కౌన్సిల్ యొక్క చరిత్రలో మీ పేరు చిరస్థాయిలో మిగిలిపోతుంది. మీకు ఆ ట్యాక్టు, కెపాసిటీలు ఉన్నాయి. సామర్థ్యం ఉంది. మనం చేయలేకపోతే వివిధ కారణాలవల్ల మనం దెబ్బతింటాము. సాధ్యమైనంత వరకు, స్పీకర్ హౌజ్‌లో ఎంత తక్కువ మాట్లాడితే, అంత సక్‌సెస్‌ఫుల్‌గా హౌజ్ రన్ చేయగల్గుతారు. హౌజ్‌ని నడిపించే ట్యాక్ట్ చాలా ముఖ్యం. చుక్కా రామయ్య గారు మాట్లాడుతూ, అధ్యక్ష స్థానంలో ఉన్న వారు అటువైపు (ప్రతిపక్షం) చూడాలని అన్నారు. ఇటువైపు (పాలకపక్షం) సభ్యులు వారివైపు చూడాల్సి ఉందని అన్నారు. మీరు ఇరువైపులా చూడాల్సిన అవసరం ఉంది. అన్ని పార్టీల వారికి అవకాశం లభించేలా చూడాలి. ఇది పెద్దల సభ కనుక, వారు వారు నమ్ముకున్న సిద్దాంతాలు వారి వారికి ఉన్న అంశాలు ప్రజల ముందుకు తీసుకువచ్చే అవకాశం ఖచ్చితంగా కల్పించాల్సిన బాధ్యత మీపై ఉంది. సభ్యుల బాధ్యత సభను నడిపించుకోవాలి. గత రెండు మూడు రోజులుగా ఉభయ సభల్లో జరుగుతున్న అంశాలను చూస్తున్నాము.

సభల్లో బాధాకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. కానీ we have been sent here by the people to represent their grievances and problems. ఏ నిమిషానికి ఆ నిమిషం ప్రజల సమస్యలు తెలుసుకోడానికి ఇక్కడకి పంపించారు. ఆ కర్తవ్యాన్ని నెరవేర్చలేనప్పుడు మనము మనని ఎన్నుకొన్న వారికి న్యాయం చేసిన వారం కాము. ఆ బాధ్యత గ్రహించాల్సిన అవసరం వారిపైన ఉంది. వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ సభా సమయాన్ని వృధా చేస్తామనే పద్ధతి మంచిది కాదు. దీనిని అందరం దృష్టిలోపెట్టుకోవాలి. ఇక్కడ కొద్ది మందికే మీరు కొత్త కావచ్చు కానీ, చాలా మందితో మీకు సత్ సంబంధాలు ఉన్నాయి. ఆ సీట్‌లో ఉన్నప్పుడే కాకుండా, బయట ఉన్నప్పుడు మీరు సమన్వయపరచుకొని, మీకున్న అలవాటు మేరకు, అవి నాకు తెలుసు, మీకు తెలుసు, మిత్రులందరికి తెలియజేయాలన్న ఉద్ధేశ్యంతో అవి చేసుకొన్ననాడు మీకు చక్కని సహకారం లభిస్తుందన్న విశ్వాసం నాకు ఉంది. మీది చాలా పెద్ద గమ్యం. మీ మనస్సులో చాలా విషయాలు మెదలుతూ ఉంటాయి. ఒక విషయం చెపుతాను. ఇది ఆత్మీయతతో చెపుతున్నాను. నేను కాంగ్రేస్ పార్టీలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షణ్ణి కావాలని చాలా ప్రయత్నం చేశాను. కానీ కాలేదు. మన రాష్ట్ర కాంగ్రేస్ అధ్యక్షుణ్ణి అయ్యాను. మీ మనస్సులో ఇంకేమో కావాలని ఉన్నప్పటికి కూడా డెప్యూటీ ఛైర్మన్ కావాలని ఊహించి ఉండరు. కానీ అవకాశం మీకు వచ్చిందంటే అది ఊహించని పరిణామం.

మ.12.40

This is an opportunity for you. రాష్ట్ర ప్రజల దగ్గర, అన్ని పక్షాల దగ్గర, ఎంతో చక్కని డెప్యూటీ ఛైర్మన్‌గా హౌస్‌ను ప్రిసైడ్ చేస్తూ, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ప్రజల సమస్యలను హైలైట్ చేయడానికి బ్రహ్మాండమైన అవకాశం ఇచ్చి, ఈ హౌస్‌కు న్యాయం చేశారనే పేరు తెచ్చుకోగలగిన అవకాశం మీకు లభించింది. మీకున్న అత్యున్నతమైన భావాలతో మీకున్న అనుభవంతో ఆ రకంగా మీరు సాధిస్తారని విశ్వాసంతో , భగవంతుడు మిమ్ములను ఆశీర్వదించి, ఆయురారోగ్యాలు ఇచ్చి, అన్ని విషయాలలో మీ వెంట ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ డెప్యూటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ముందుగా మిమ్ములను అభినందిస్తున్నాను. మీరు నెహ్రూగారి ఆలోచన విధానానికి ప్రతినిధి అని నేను భావిస్తూ ఉంటాను. నెహ్రూగారి ఆలోచనల్లో మూడు అంశాలున్నాయి– సంక్షేమ రాజ్య స్థాపన, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్య స్థాపన – ఈ మూడు విధానాలకు సాధారణంగా మిమ్ములను ప్రతినిధిగా భావిస్తుంటాను. ఆ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నాను. గుంటూరులో గత దశాబ్ద కాలంగా విద్యా రంగ పరిరక్షణకు మేము చేసిన అనేక ఉద్యమాలకు మీరు చేయూత నిచ్చారు. అందులో మీరు కూడా స్వయంగా పాల్గొన్నారు మాతోబాటుగా . ఈ మండలిలో కూడా రేపు విద్యా సమస్యల మీద చర్చ వచ్చినపుడు మీ సహాయ సహకారాలు మాకు అందించాలని కోరుతున్నాం . గుంటూరు నగరం, గుంటూరు జిల్లా పట్ల మీకు ప్రత్యేకమైన ప్రేమ, ఆసక్తి వుంది ఇటీవల జూలై 9 వ తారీఖున కొత్త ఇన్‌ఛార్జ్ మంత్రి నేతృత్వంలో జరిగిన డిఆర్‌సి మీటింగులో గుంటూరు నగర మంచినీటి సమస్యను చాలా ఎఫెక్టివ్‌గా మీరు ప్రస్తావించారు. గుంటూరు నగర మంచినీటి సమస్యను పరిష్కరించడానికి కూడా మీరు ఈహోదాను ఉపయోగించుకోవాలని, రాబోయే రోజుల్లో మీరు నిష్పక్షపాతంగా ఈ సభను నడిపించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్ననలను పొందాలని నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد سلطان احمد۔ چیرمین صاحب! آج میں بہت ہی خوشی محسوس کر رہا ہوں کہ ہم میں سے آپ کو پورے ہاؤز نے unanimous طریقہ سے ڈپٹی چیرمین کے عہدے کے لئے چنا۔ اتنی بڑی تعداد میں support بہت کم دیکھا گیا ہے، اور جہاں تک میں بھی 1989 سے آپ سے پرچت ہوں اور میں نے بھی دیکھا ہے کہ آپ بہت جوش میں آنے والے ایک sincere نیتا ہیں۔ Hon'ble Sri D.Srinivas ji نے جو کہا کہ آپ اگر اپنے آپ کو کنٹرول کریں تو آپ بہت ہی کامیاب اسپیکر ثابت ہوں گے، اور اس میں کوئی شک نہیں کہ آپ لوگوں کا دل مول لینے میں، لوگوں سے جلدی دوستی کرنے میں بڑی مہارت رکھتے ہیں۔ کانگریس پارٹی کے ترجمان کی حیثیت سے میں نے آپ کو کئی بار سنا ہے۔ آپ نے جو basic باتیں اس زمانے میں کانگریس کے اصولوں کے بارے میں بتائیں، اس سے کئی لوگوں نے کافی معلومات حاصل کیں۔ میں شکرگزار ہوں کہ عالی جناب ہر دل عزیز سی ایم راجشیکھر ریڈی جی کا جنہوں نے آپ کو اس عہدے کے لئے راضی کیا، اور آپ نے اس کو قبول کیا۔ یہ ہماری کاؤنسل کی بہت بڑی خوش قسمتی ہے۔ میں آپ کو نہ صرف یہ کہ کاؤنسل کی جانب سے بلکہ State کے پورے minorities کی جانب سے، جو سب کے لئے، ہمارے minorities کے لئے فخر ہے کہ آپ اس عہدۂ جلیلہ پر فائز ہوئے ہیں۔ میں پورے minorities کی جانب سے آپ کو مبارکباد دیتے ہوئے اجازت لیتا ہوں، جے ہند۔

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, అన్ని పక్షాల సమన్వయంతో శాసన పరిషత్‌కు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మిమ్ములను అభినందిస్తున్నాను. మీరు మొదటి నుంచీ కూడా వామపక్ష వాదులు . వామపక్ష వాదులుగా వుంటూనే కాంగ్రెస్‌వాదిగా కొనసాగుతున్నారు. కాబట్టి ఎడమ, కుడిని సమానంగా చూస్తూ సభను నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. మీరు శాసనసభ్యులుగా వున్నా, మినిష్టర్‌గా వున్న రోజుల్లో ప్రత్యక్షంగా మీతో మాకు పరిచయం లేక పోయినా మీరు మాట్లాడిన విధానం, మీరు ఒక ముస్లిం అయినప్పటికీ మీరు తెలుగులో స్పష్టంగా మాట్లాడి అందరికీ వివరించిన విధానం మాకు బాగా నచ్చింది. ఎప్పుడైతే నామినేషన్ వేయాలనే ఆలోచన వచ్చిందో అప్పుడే మేము సెక్రటరీగారి దగ్గరికి వెళ్లి , మేము మహ్మద్ జానీ గారికి నామినేషన్ వేస్తామని మాట చెప్పాం . మీరు సభా గౌరవాన్ని కాపాడుతూ హుందాగా కార్యక్రమాలను నిర్వహిస్తారని కోరుకుంటున్నాం . మీరు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన వారైనప్పటికీ, మేము కూడా శాసన పరిషత్‌లో అల్పసంఖ్యాక వర్గాలమే కాబట్టి, మమ్ములను దృష్టిలో పెట్టుకుని ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాం . మీరు ప్రశ్న వేస్తున్నపుడు గమనించాం, స్పష్టంగా ఉంటుంది. దానికి జవాబు రాబట్టాలనే ఆలోచన చేస్తూ వచ్చారు. మేము కూడా ప్రశ్నలను సూటిగా,స్పష్టంగా వేస్తాం, అదే విధంగా మంత్రులతో కూడా స్పష్టమైన సమాధానాలు ఇప్పించే విధంగా వ్యవహరిస్తూ సభకు గౌరవం తెస్తూ, భవిష్యత్తులో అందరూ మెచ్చే రీతిగా వ్యవహరిస్తారని, మేమందరమూ ఎంతో గర్వపడుతున్నాం, ఇంతమంది చేత ఏకగ్రీవంగా మీరు ఎన్నికయ్యారు కాబట్టి తప్పనిసరిగా భవిష్యత్తులో ఈ సభ గౌరవ మర్యాదలు నిలబెట్టడానికి మీరు కృషి చేస్తారని , ఎడమ వైపున వున్న వారిని మాత్రం తప్పనిసరిగా చూస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

• డాక్టర్ పి.వి. రంగారావు ః అధ్యక్షా, సంపూర్ణమైన, పరిపూర్ణమైన మద్దతుతో ఏకగ్రీవంగా మీరు ఈ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించినందుకు మా హృదయపూర్వకమైన శుభాభినందనలు తెలియజేస్తున్నాం . నార్మన్

---

• An asterisk before the name indicates by the Member

పీలే అనే తత్వవేత్త ఒక విషయం చెప్పారు .... "Think enthusiastically about everything, especially about your job. If you do, you will put a touch of glory in your duty and that will take you to the heights and peaks. You will reach greatness and great heights if you love your job ."అని చెప్పారు. మనకు లభించిన అవకాశం చిన్నదా పెద్దదా అన్నది కాకుండా , ఇందిరాగాంధీగారు చెప్పేవారు, ఒక చిన్న పనిని అద్భుతంగా చేయగలిగిన వాడు పెద్ద పని చేసే అవకాశం వచ్చినపుడు ఇంకా అత్యంత అద్భుతంగా, సౌందర్యంగా, సుందరంగా చేయడానికి అవకాశం వుంటుందని . మీరు కూర్చున్న ఆ ఉన్నత ఆసనం ఒక రకంగా విక్రమార్క సింహాసనం . ఆ విక్రమార్క సింహాసంలో ఉన్నపుడు కుడివైపు చూస్తే కుడి కన్ను మెల్ల అంటారు, ఎడమ ప్రక్క చూస్తే ఎడమ కన్ను మెల్ల అంటారు కాబట్టి అలా గాకుండా సమదృష్టితో అందరినీ పరికించి, పరిశీలించి సమన్యాయం చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, మీరు జాతీయ ముస్లిం వాదులు . ఒక జాతీయ ముస్లిం వాదిగా మన ముఖషిర్షా తర్వాత 23 ఏళ్ల తర్వాత మీరు ఈ స్థానానికి రావడం జరిగింది. అంటే రాష్ట్రంలోనే గాకుండా దేశంలో ఒక గొప్ప ఆదర్శాన్ని మీరు సృష్టించబోతున్నారు. ఒకప్పుడు రాష్ట్రపతిగా వున్న మన సంజీవరెడ్డిగారు లోక్‌సభ స్పీకర్‌గా పని చేసినపుడు స్వపక్షం, ప్రతిపక్షాలందరీ మన్నలను పొంది చాలా గొప్ప స్పీకర్‌గా ప్రశంసలను పొందారు. అదే విధంగా మీరు కూడా అటు ప్రతిపక్షాలు, ఇటు స్వపక్షాల వారందరినీ సమదృష్టితో చూసి వారందరి ప్రశంసలు పొంది ఒక చరిత్ర సృష్టించబోతున్నారని అనుకుంటున్నాను. ఇప్పుడు కౌన్సిల్‌కు సెకండ్ ఇన్నింగ్స్ మొదలైంది. ముందు ఛైర్మన్‌గా డాక్టర్ చక్రపాణిగారు, ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో డెప్యూటీ ఛైర్మన్‌గా మహ్మద్ జానీగారు చరిత్రలో నిలిచిపోవడం జరుగుతుంది. దాన్ని శాశ్వతం చేయడానికి అందరి మన్ననలు పొంది, ప్రశంసలు పొంది, సమదృష్టితో వ్యవహరించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగాభవానీ : అధ్యక్షా, మిమ్ములను అభినందించే ముందు ఒక వ్యక్తిని నేను తప్పకుండా అభినందించుకోవాలి. ఆ బాధ్యత నామీద వుంది. ఆయన ఒక వ్యక్తి కాదు, శక్తి. ఆయనే మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ కౌన్సిల్ పునరుద్ధరించి, మిమ్ములను ఆ స్థానంలో కూర్చోవడానికి, ఆ స్థానంలో వున్న మిమ్ములను నేను అభినందించడానికి అవకాశం కల్పించిన మన ప్రియతమ ముఖ్యమంత్రిగారిని అభినందించుకుంటూ, మా అందరి హృదయపూర్వక మద్దతుతో మీరు ఆ స్థానంలో వున్నారు. ఆ స్థానానికి మీరు వన్నె తెస్తారని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

మ.12.50

ఇంతకుముందు నా సోదరీమణి శ్రీమతి గల్లా అరుణ కుమారి అన్నట్టుగా , ఇంకా ఎంతోమంది అన్నట్టుగా ఆ మె అభ్యర్థనను మన్నించారు. భవిష్యత్తులో ఉపాధ్యక్షులుగా ఉండి మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని అటు వైపు, ఇటు వైపు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఆశిస్తున్నాను. కాంగ్రెసు పార్టీలో నాకు మీతో 25 సంవత్సరాల అనుబంధం ఉంది. తమరు వివిధ పదవులు అలంకరించారు. బాష మీద చాలా మంచి పటుత్వం ఉంది. మీ భాషా పటిమకు 25 సంవత్సరాల నుండే మీశ్రోతను. ఎవరైనా మంచి శ్రోతగా ఉంటేనే భవిష్యత్తులో మంచి వక్త కాగలరని అనుకున్నాను. తెలుగు భాష మీద మీ పట్టు చూసి చాలా ఆశ్చర్యపోయాను. సబ్జక్ట్‌ను ఎలా ప్రజంట్ చేయాలో మిమ్ములను చూసి నేర్చుకున్నాను. నేను మీకు ఏకలవ్య శిష్యురాలిని. కౌన్సిల్‌లో అనుభవం ఉన్నవారు ఉపాధ్యక్షుల స్థానంలో ఉన్నారు. కాబట్టి ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికల ప్రచార సమయంలో పలు చోట్ల చక్కని ఉపన్యాసాలు

ఇచ్చారు. నేను చాలా ఉత్తేజితురాలిని అయ్యాను. తమరు ఉపాధ్యక్ష స్థానంలో ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అటూ, ఇటూ, ఎటు చూసినా మా మహిళల మీద పూర్తి దృష్టి సారించాలని కోరుకుంటూ, నాకు ఆవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد سلطان احمد۔ چیرمین صاحب! آج میں بہت ہی خوشی محسوس کر رہا ہوں کہ ہم میں سے آپ کو پورے ہاؤز نے unanimous طریقہ سے ڈپٹی چیرمین کے عہدے کے لئے چنا۔ اتنی بڑی تعداد میں support بہت کم دیکھا گیا ہے، اور جہاں تک میں بھی 1989 سے آپ سے پرچت ہوں اور میں نے بھی دیکھا ہے کہ آپ بہت جوش میں آنے والے ایک sincere نیتا ہیں۔ Hon'ble Sri D.Srinivas ji نے جو کہا کہ آپ اگر اپنے آپ کو کنٹرول کریں تو آپ بہت ہی کامیاب اسپیکر ثابت ہوں گے، اور اس میں کوئی شک نہیں کہ آپ لوگوں کا دل مول لینے میں، لوگوں سے جلدی دوستی کرنے میں بڑی مہارت رکھتے ہیں۔ کانگریس پارٹی کے ترجمان کی حیثیت سے میں نے آپ کو کئی بار سنا ہے۔ آپ نے جو basic باتیں اس زمانے میں کانگریس کے اصولوں کے بارے میں بتائیں، اس سے کئی لوگوں نے کافی معلومات حاصل کیں۔ میں شکرگزار ہوں کہ عالی جناب ہردلعزیز سی ایم راجشیکھر ریڈی جی کا جنہوں نے آپ کو اس عہدے کے لئے راضی کیا، اور آپ نے اس کو قبول کیا۔ یہ ہماری کاؤنسل کی بہت بڑی خوش قسمتی ہے۔ میں آپ کو نہ صرف یہ کہ کاؤنسل کی جانب سے بلکہ State کے پورے minorities کی جانب سے، جو سب کے لئے، ہمارے minorities کے لئے فخر ہے کہ آپ اس عہدۂ جلیلہ پر فائز ہوئے ہیں۔ میں پورے minorities کی جانب سے آپ کو مبارکباد دیتے ہوئے اجازت لیتا ہوں، جے ہند۔

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, సుమారు 3 దశాబ్దాల సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగి అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ అనేక కీలక పదవులు పొంది మీకిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని కూడా నిర్విఘ్నంగా చేయడం జరిగింది. ఒక కార్మిక నాయకుడిగా మీ రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రిగా ఎదిగి యావత్ రాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందారు. నేను రాష్ట్ర యువజన కాంగ్రెసులో కార్యవర్గ సభ్యుడిగా చేరిన కొత్త రోజులు. 1981వ సంవత్సరం మీరు ఎమ్ఎల్ఏగా రావడం, అప్పటి నుండి చక్కని సంబంధాలు కలిగిన వ్యక్తిగా పార్టీలో ఏ బాధ్యతను అప్పగించినా చక్కగా చేసేవారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా , దానిని పరిష్కరించడానికి జానీగారు సమర్థుడని కొన్నిసార్లు మిమ్ములను పంపించడం మాకు తెలుసు. 1985లో , 1989లో మీరు ఎన్నిక అయిన తరువాత రాష్ట్ర మంత్రిగా మీకిచ్చిన బాధ్యతను ఎంత చక్కగా నిర్వర్తించి మంచి పేరు పొందారు. కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు పార్టీలో మీరు ఎన్నో కీలకమైన బాధ్యతలు చేపట్టిన రోజులు నాకు గుర్తున్నాయి. ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీ యొక్క బాధ్యతలు పూర్తిగా చేపట్టారు. అటు ప్రతిపక్షం చేస్తున్న చెడు కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వెలికితీసి ప్రజల ముందు ఉంచడంలో మీరు ముందుండేవారు. రాష్ట్రంలో ఎక్కడైనా మత సామరస్యానికి విఘాతం కలిగినప్పుడు ఎటు వైపూ వంగకుండా ఎటు న్యాయం ఉందో అటు వైపు మాట్లాడేవారు. లౌకిక వాదానికి మీరు ప్రతీక . అన్ని వర్గాలను, అన్ని మతాలను సమన్వయం చేసి ప్రత్యేకమైన ఆకర్షణతో మాట్లాడే వారు. 2004లో పార్టీ కొన్ని కారణాల వల్ల అవకాశం ఇవ్వనప్పటికీ పార్టీని అంటిపెట్టుకొని క్రమశిక్షణతో పని చేసి కాంగ్రెసుపార్టీని గెలిపించడంలో మీరు తీసుకున్న నిర్ణయం కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ మరిచిపోదు. ఏకగ్రీవంగా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినప్పటికీ అది మీకు చిన్నదే అవ్వవచ్చు. మీరు అంకిత భావంతో చాకచక్యంతో , సమర్థతతో ఈ సభలో చక్కని కార్యక్రమాలు జరపాలి. మీ యొక్క

అమూల్యమైన ఆలోచన సరళిని మా యొక్క సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడానికి ఈ సభకు గౌరవాన్ని, ప్రతిపత్తిని తీసుకురావడానికి శ్రద్ధ వహిస్తారని తెలియచేస్తున్నాను.

మ. 1.00

ఏ పార్టీని విడిచిపెట్టకుండా అన్ని పార్టీలను సమదృష్టితో చూడాలని కోరుతున్నాను. ఈ పెద్దల సభకు మరింత గౌరవాన్ని తీసుకురావడానికి, మీ యొక్క సేవలు తప్పనిసరిగా ఉపయోగపడతాయని, ఈ విషయంలో మేమందరం మీకు సహకరిస్తామని తెలియజేస్తూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, మీరు డిప్యూటి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు శుభాభినందనలు. మీ ఎన్నిక నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే, మీరు రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు నేను పి.ఆర్.టి.యు అధ్యక్షులుగా ఉన్నాను. అప్పుడు మీ దగ్గరకు వచ్చాను. అప్పుడు అంత పరిచయం లేదు. నేను సెక్రటరీకి ఫోన్ చెయ్యాలని చెబితే, అప్పటికప్పుడు మా ముందే ఫోన్ చేసారు. మీరు బహుశ మరచిపోయి ఉండొచ్చు. నేను మరచిపోలేదు. మీరు చూపించే ఆప్యాయత మరచిపోలేము. అది ఫ్రెండ్‌షిప్ లాగ ఉంటుందని నేను ఇరవై ఏళ్ల నుండి గమనిస్తున్నాను. మీకు మంత్రి కావాలని ఉంది. అయినా ఫరవాలేదు, ఎందుకంటే, మంత్రి పదవికి కండిషన్స్ చాలా ఉన్నాయి. కొత్త కొత్త నిబంధనలు చాలా ఉన్నాయి. మీరు యోగ్యులే, గతంలో మంత్రిగా చేసిన వారే. ఇప్పుడు ఇవ్వాలని ఉన్నా ఇవ్వలేకపోవచ్చు. ఏది ఏమైనా డిప్యూటి ఛైర్మన్ ఏమి తక్కువ కాదు. ఈ పదవిని అధిరోహించిన వారు రాష్ట్ర నాయకులు అయ్యారు, స్పీకర్ అయ్యారు, మంత్రులు అయ్యారు, ఉద్యమ నాయకులయ్యారు. మీకు మంచి చరిత్ర ఉంది. మీకు మంచి భవిష్యత్ ఉంటుందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మీకు మేలు కలగాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. అంతేకాదు, చాలా సంవత్సరాల తరువాత అంటే 23 సంవత్సరాల తరువాత శాసనమండలి ఏర్పడింది. అనుకోకుండా ఉపాధ్యాయులు ఇందులో సభ్యులుగా ఉండడం, చాలా మంది ఉపాధ్యాయులు, మమ్మల్ని నమ్ముకున్నారు. మమ్మల్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటే మీకు మంచి పేరు వస్తుంది. ఏది ఏమైనా అందరినీ ఇంపార్షియల్‌గా చూడాలని కోరుతున్నాను. కొంతమందినీ ఎక్కువగా, కొంతమందిని తక్కువగా చూడవద్దు. అందరినీ సమానంగా చూస్తే మంచి పేరు తెచ్చుకోగలరని, చరిత్రలో నిలిచిపోతారని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మీ లాంటి వారికి పదవులు వస్తాయి, పెల్తాయి, ఈ పదవులు ముఖ్యం కాదు. ఏమి చేసారు, ఎట్లా నిర్వహించాలనేది చాలా ముఖ్యం. మీరు కరుడుగట్టిన కాంగ్రెస్ వాది. కాబట్టి అందరినీ కలుపుకొని పోతే మంచిపేరు వస్తుంది. అదే విధంగా మాకు కూడా అవకాశం ఇచ్చారు అని విశ్వాసం కలుగుతుంది. శాసనమండలికి మీ ద్వారా న్యాయం జరగాలని, పెద్దల సభ పెద్దల సభ లాగ కొనసాగడానికి మీ సహాయసహకారాలు ఉండాలని తెలియజేస్తూ మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, ఇవ్వాళ, ఈ సభకు తమరు ఉపాధ్యక్షులుగా బాధ్యత తీసుకున్నారు. మీకు బహుశ ఇది ఒక ప్రత్యేకమైన రోజుగా అనిపించకపోవచ్చు. కానీ మీతో సంబంధం ఉన్నటువంటి, మిమ్మల్ని ఎరిగినటువంటి ప్రతి ఒక్కరికీ మా అందరి శ్రేయాభిలాషి ఇవాళ్ల ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అత్యున్నతమైన ప్రజా బాధ్యతులు నిర్వహించే సభకు ఉపాధ్యక్షులుగా నియమించారనే ఆనందం యావత్ ఆంధ్ర రాష్ట్రానికి ఉంటుంది. అదే భావం నాకు కూడా ఉందనే మాట మనవిచేస్తున్నాను. జానీ గారు 1985 వ సంవత్సరంలో

ఆనాటి ఆ చట్ట సభలో, వారితో ఒక సమన్వయ సభ్యునిగా ఉండే అవకాశం నాకు కలిగింది. ఆ సభలో జానీ గారు ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించే సభ్యులుగా ఉన్నారు. పాలక పక్షంలో ఉన్నటువంటి నేను ఆ ప్రతిపక్షంలో ఉన్నటువంటి సభ్యులందరినీ ఆకర్షించుకునేటువంటి, వారితో పరిచయాలు ఏర్పడినటువంటి అవకాశాలు నాకు లభించాయి. ఆనాటి పెద్దలు బాగారెడ్డిగారు, మీరు, బాపిరాజు గారు, ఈనాటి మన ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు లాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యం ద్వారా చట్టసభలకు ఎన్నుకోబడిన వ్యక్తులు, ఏ పార్టీ వారైనా, ఏ వర్గానికి చెందిన వారైన, వాళ్లలో ఉన్నటువంటి ప్రజలను గౌరవించే, చట్టసభలను గౌరవించి ఆలోచన వారికి ఉంది. పార్టీలకు అతీతంగా స్నేహసంబంధాలు పెంపెందించుకున్న విషయం ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. అందువల్లే, మీరు నన్ను ప్రేమించేవారు, నేను అమితంగా మిమ్మల్ని గౌరవించే ఆలోచన, అవకాశం నాకు లభించాయి. పదవులు అనేటువంటివి మనం ఆశిస్తే వచ్చేవి కావు. మనకున్నటువంటి కులాన్ని, ఆర్థికపరమైన లాబాన్ని అడ్డం పెట్టుకుంటే వచ్చేవి కావు. కేవలం అవి పూర్వ జన్మ సకృతాలు. రాజ్య అధికారాలన్నా, బాధ్యతలన్నా సహజంగా పుట్టుకుతో ఆ భగవంతుడు మనకి ప్రసాదించే గొప్ప వరాలు.

అధ్యక్షా, దేశం యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాటి రాజ్యాంగ నిపుణులు, దేశం పట్ల విశ్వాసం, భక్తి కలిగిన ఆనాటి త్యాగమూర్తులు ఆలోచించినటువంటి ఆలోచన మేరకు దేశంలో కాని రాష్ట్రాలలో గాని రెండు సభలు రావడం జరిగింది. ఈ దేశ ప్రజల యొక్క బాధ్యతను గుర్తించి, చర్చించాలనే ఆలోచనతో మనం పెట్టుకున్నటువంటివి ఈ సభలు. అదృష్టమో, దురదృష్టమో గడచిన ఇరవై, ఇరవై రెండు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ఈ సభ లేనటువంటి లోటు ప్రత్యక్షంగా కనబడుతుంది. దానిని గమనించిన కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం మరీ ముఖ్యంగా మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఈ సభ యొక్క ప్రాధాన్యతను గుర్తించారు. ప్రజల అవసరాలు, క్షేమాలు ఈ సభ ద్వారా తీరాలని వారు ఆలోచించి ఈ సభకు జీవనం పోసారనే విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆలాంటి సందర్భంలో ఈ సభ యొక్క బాధ్యతను తీసుకున్న మీరు, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యం పట్ల సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తిగా మీకు పేరుంది. చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇందాక పాలడుగు వెంకట్రావు గారు కూడా మాట్లాడారు. గొప్ప మానవతా వాదని మీ గురించి మాట్లాడారు. చట్ట సభల యొక్క ప్రాధాన్యతలు తగ్గుతున్నాయి, చట్ట సభలో ఉన్న వ్యక్తులుగా, వ్యవస్థ నాయకులుగా ఉన్న మనం ఈ సభను నిర్వీర్యం చేస్తున్నాము, ప్రజలు అపహాస్యంగా చెప్పుకునే పరిస్థితులు సంభవిస్తున్నాయి. అనేక ఆలోచనలతో, వారికున్నటువంటి సమస్యలపై, ప్రాంతాల యొక్క అభివృద్ధి పై నిరంతరం శ్రమిస్తారు, వాటి కోసం వాళ్ల ఆలోచనలను ఈ సభలో పెడతారని అనుకుంటున్నారు. ఆ ఆలోచన తో ఎన్నుకోబడిన నాయకుల యొక్క తీరుతెన్నులను గమనిస్తూ, వారు ఎంత అపహాస్యం చేస్తున్నారు ఈ చట్టసభలో అనే పరిస్థితిని ప్రత్యేకంగా వారి ఉపన్యాసం ద్వారా జ్ఞాపకం చేసారు. 27 సంవత్సరాల నుండి, రాష్ట్ర సభలో గాని, జిల్లా స్థాయి సభలలో గాని ప్రాతినిధ్యం వహిస్తున్న మేము ఈనాడు రాష్ట్రం ఇలాంటి గొప్ప మేధావి వర్గం నుండి రాష్ట్ర ం యొక్క ప్రయోజనాలను కాపాడేందుకు పాటు పడతాము. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే పరిస్థితులు మళ్లీ నిర్మించబడాలనే ఆలోచనతో మేము ఉన్నాము. ఈ సభను చాలా హుందాగా నడుపుకుందాము. రాష్ట్ర ప్రయోజనాలను, రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని మరీ ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కంచే మంచి సభగా, పెద్దల సభగా ఉండాలని కోరుతున్నాను.

మ.1.10

ఆ గొప్ప తనాన్ని కాపాడి ముందుకు నడిపించే విషయంలో జానీగారి యొక్క పాత్ర ముఖ్యంగా మీ ఆలోచనతో దోహద పడుతుంది. చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు, వాళ్లకి మంచి ఆలోచనలు ఉన్నాయి. ఆ ఆలోచనలు తగిన రీతిలో సభని నిర్వహిస్తూ ముఖ్యంగా ఈ రాష్ట్రంలో రెండు సభలలో ప్రజా అవసరాల కోసం ప్రజాచట్టాన్ని లేదా ప్రయోజనాల కోసం ఆలోచించి ప్రతి ఆలోచనా కూలంకషంగా చర్చించి తద్వారా ఈ సభలో హుందాతనాన్ని గౌరవాన్ని కాపాడే విషయంలో మీయొక్క బాధ్యతలు మరి ఎక్కువగా ఉన్నాయని ఈ సందర్భంలో జ్ఞాపకం చేస్తున్నాను. మీ నుంచి ఎన్నో నేర్చుకున్నాము. రాజకీయ వ్యవస్థలో, ప్రజా జీవితంలో మా లాంటి చిన్న తరగతి నుంచి వచ్చిన వ్యక్తులం ఎంతో క్రమశిక్షణతో ఉండాలి. మా జీవితంలో చాలా విషయాలు మీ నుంచి నేర్చుకొనేటట్లు చేశారు. మా లాంటి పేద వాళ్లం, చిన్న తరగతి వాళ్లం ముఖ్యంగా మాకు ఉన్న కమిట్మెంట్సు ఎప్పటికప్పుడు మేము వాటిని మననం చేసుకుంటూ ముందుకు నడవలసిన అవసరం ఆలోచనలు ఒక మహోత్తరమైన మాట . చిన్న వయస్సులోనే మాకు నేర్పినటువంటి వ్యక్తలు మీరు. అందుచేత మీకన్నా ముందుగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించినప్పటికి వయస్సు రీత్యా మీలో దాగివున్నఉన్నటువంటి ప్రజాస్వామ్యవాది, మీ ఆలోచనలు, మిమ్ములను, మేము ఒక గురువుగా సంబోధించాము. ఆ విధంగానే ఇలాంటి సందర్భాలలో ఆలోచనలు కాని మీ డైరక్షన్సు కాని నా లాంటి వారికి అవసరమేనని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇదే హౌస్లో చాలామంది కొత్తవారు ప్రతి ఒక్కరు జానీగారి స్ఫూర్తిని ,వారిలో ఉన్న క్రమశిక్షణ, ఆ గొప్ప సహనం, తప్పకుండా నేర్చుకోవలసిన అంశంగా మనవిచేస్తూ, చిన్న వాడిని మీకు చెప్పే పెద్దవాడిని కాదు కాని పాలడుగు వెంకటరావు, మా బాపిరాజుగారు చెప్పిన మాట మీ ఆరోగ్యం విషయంలో మాత్రం ఎందుకంటే మీరు కుర్చి నుంచి బయటకు వెళ్లారు అంటే మీ రెండు వేళ్ల మద్య సిగరెట్టు వుంటుంది. ఎప్పుడు చూచినా, ఎప్పుడు మీతో సంభాషించినా ఆ సందర్భాలలో మిమ్ములను గమనించాను. దానిని విడచి మంచి ఆరోగ్యవంతుడిగా మంచి పరిపూర్ణమైన మనిషిగా మీరు ఉండాలి. దానివల్ల చెడు ప్రభావాలు మనిషికి ఏమైనా వస్తాయి ఏమో నాకు తెలియదు. నేను సిగరెట్టు కాల్చిన వ్యక్తిని కాను, కాబట్టి పెద్దలు చెప్పిన మాట విని మీ ఆరోగ్యంతో మంచి ఆలోచనాపరుడుగా రాష్ట్ర ప్రయోజనాలు,ఈ రాష్ట్ర ప్రభుత్వం అధినేత డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ఈ వ్యవస్థను ముందుకు నడిపిస్తూ మా అందరికి నిరంతరము మీరు ఆదర్శవంతులుగా ఉండాలని మనవిచేస్తూ మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

• శ్రీ బి.కమలాకరరావు:ఉపాధ్యక్షులు, అందరిచేత యూనానిమస్గా ఎన్నుకోబడిన సందర్భంగా మా హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతూ మీకు భగవంతుడు మంచి ఆయుఆరోగ్యాలు, సంతోషం, సభను మంచిగా నడిపే దక్షిత ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను మీ వ్యక్తిత్వం గురించి చాలా మంది పెద్దలు వివిధ కోణాల నుంచి అవిష్కరించారు. కొంతమంది మీకు కోపం ఎక్కువ అన్నారు. కాని నేను మాత్రం మీకు భావోద్వేగం ఎక్కువ అంటున్నాను. ఆ ఉద్వేగంలోనే మీ బాషా పటిమ బయటకు వసాయి. మీభావాలు బయటకు వచ్చాయి వివిధ సందర్భాలలో అవి వినే అవకాశం నాకు దక్కింది మీ దగ్గర, కొంత నేర్చుకొనే అవకాశం పార్టీ పరంగా మాకు దక్కింది. మీరు మంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనులు చాలా మంది చెప్పారు. కాంగ్రేస్ పార్టీలో ఒక ఉదాహరణనను మాత్రం నేను తప్పకుండా చెప్పగల్గుతాను. ఖమ్మం పంచాయితీరాజ్ ఎలక్షన్సులో మీరు అబ్జర్వర్గా ఉన్నప్పుడు చాలా క్లిష్టమైన పరిస్థితులలో మీ నైపుణ్యంతో సునాయాసంగా మన పువ్వాడ నాగేశ్వరరావుగారు, అందరికి ఆమోదయోగ్యంగా మీరు ఎన్నికలు జరిపించిన పద్ధతి చాలా

• An asterisk before the name indicates confirmation by the Member.

అభినందనీయం .  మీయొక్క అనుభవంలో అది కల్కితురాయిగా వుంటుందని నేను భావిస్తున్నాను.  అలాంటి అవకాశాలు మీకు మరెన్నో రావాలని మీయొక్క వ్యక్తిత్వం ఇంకా బయటకు రావాలని ప్రార్దిస్తూ  మీకు అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ పి.గోవర్ధనరెడ్డి: ఉపాధ్యక్షులుగా ఈ రోజు ఈ సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. చాలామంది మిత్రులు చాలా విషయాలు చెప్పారు. నేను వాటికి పోకుండా,  మన సభను విన్నూత్న రీతిలో దీనిని నడపడానికి సభలో అందరు కూడా మీకు సహకరించాలని కోరుతున్నాను, అనవసరంగా ప్రతి రోజు గంట సమయం మనం అనవసరమైన చర్చలతో వృదాచేస్తున్నాము. ఎన్నో సబ్జెక్టులు మనం చర్చించడానికి అవకాశం లేకుండా పోయింది. కాబట్టి కొంతమంది మిత్రులు ఇక్కడ కావాలని చెప్పి అనవసరంగా రాద్ధాంతాన్ని సృష్టించి దానిని మనం అది కూడా చర్చించడానికి అవకాశం వున్నది.  దానిని చర్చించడానికి వీలు లేకుండా సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. వాళ్ల నాయకుడికి, వాళ్లకి కూడా భగవంతుడు ఈ సభలో మెలిగే విధంగా వాళ్లకి విజ్ఞత ఇవ్వాలని చెప్పి నేను కోరుతున్నాను. చాలామంది  ఆవేశం జాస్తీ చెబుతూవుంటారు, నేను అవేశం అని చెప్పను. ఎందుకంటే  నీలం సంజీవరెడ్డిగారు ఒకసారి లోకసభలో చెప్పినారు. అన్యాయం జరిగే విషయాలు అన్ని కూడా తప్పక సభలో వస్తాయి కాబట్టి  వాళ్లు అన్నిటిని మనం అధికమించి సభను నడపగల్గినప్పుడే మనం గొప్ప వాళ్లం అనిపించుకుంటామని చెప్పినారు.  అదే విధంగా ఎన్నో సమస్యలు వచ్చినా కూడా ఈ హౌస్‌లో గొడవ జరిగినా కూడా  మన సభలో అందరితో సహకారం తీసుకొని సభను సక్రమంగా నడపడానికి ప్రయత్నం చేసేది వారు. ఈ రోజు ఒక  సెక్షన్ ఆఫ్ సభ్యులు వాళ్ల పార్టీ దృ కృధానికి అనుగుణంగా, వాళ్ల నాయకుడుయొక్క దృక్పదానికి అమగుణంగా కావాలని చెప్పి గోల పెట్టి సస్పెండు కావడం ప్రయత్నం చేస్తావున్నారు.  ఏ          విధంగా దీనిని అధికమించే విషయాన్ని మనందరం ఆలోచన చేసి ఈ సభని దేశంలో అత్యున్నతమైన సభగా తీర్చి మనం విషయాలను చర్చించుకొని ప్రజలకు మన పైన మంచి అభిప్రాయం కల్గే విధంగా చేయడం చాలా అవసరం . ఈ విధంగా మీరు సభని సక్రమంగా నడిచే విధంగా చేసి మేము అందరం కూడా రైజ్ చేసిన సబ్జెక్ట్సు చర్చించే విధంగా అవకాశం వచ్చే విధంగా చూడాలని మిమ్ములను కోరుతూ సభ్యులందరు తప్పక సహకరిస్తారని నేను ఆశిస్తు న్నాను.   ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు, భగవంతుడు మీకు ఆరోగ్యం ఇచ్చి ఈ సభను సక్రమంగా నడుపుకోడానికి  బలాన్ని ఇవ్వాలని చెప్పి కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.
మ.1.20

శ్రీ షేక్ హుసేన్ :  అధ్యక్షా, 22 సంవత్సరాల క్రితం రద్దయిన శాసన పరిషత్తులో చైర్మన్‌గా ఒక ముస్లిం మైనారిటీ వ్యక్తి వుండే వారు.  ఈనాడు అదే సాంప్రదాయాన్ని గౌరవిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ముస్లిం మైనారిటీని డెప్యూటీ ఛైర్మన్‌గా చేసినందుకు నేను మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

అధ్యక్షా, మీరు 1985 నుంచి కడపతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నారు.  మొట్ట మొదటిసారిగా మీరు ఆంధ్రప్రదేశ్ ముస్లిం కాంగ్రెస్ కమిటీ విభాగానికి అధ్యక్షులుగా కడప జిల్లాకు వచ్చి, తెలుగుదేశం గుండాలు ముస్లిం మహిళల మీద పాశవికంగా చేసిన దాడిని ఖండించడానికి, పరామర్శించడానికి మీరు వచ్చారు.  ఆ రోజు నుంచి ప్రతి నిత్యం ఏ కార్యక్రమం జరిగినా, ఉప ఎన్నిక జరిగినా, జిల్లా కాంగ్రెసు పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిగినా, పలుసార్లు శిక్షణా తరగతులు జరిగినా మీరు కడప జిల్లాకు పదే పదే రావడం, పదే

పదే మీ ఉపన్యాసాలతో అయితేనేమి, ప్రవర్తనతో అయితేనేమి జిల్లాలో ఉన్న కాంగ్రెసు కార్యకర్తలను ఉత్తేజితులను చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తూ, మీకున్న అపారమైన అనుభవంతో మీరు ఈ శాసన పరిషత్తును తప్పకుండా ఖచ్చితమైన మార్గంలో విలువైన సంప్రదాయాలతో ముమ్మందుకు తీసుకుపోగలరని, సంపూర్ణ ఆకాంక్షతో భగవంతుణ్ణి కోరుకుంటూ, మిమ్మల్ని సంపూర్ణ ఆయురారోగ్యాలతో చక్కగా చల్లగా చూడాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, ప్రప్రథమంగా ఆ స్థానానికి మీరు యునానిమస్‌గా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేసుకుంటూ, మీరు కొత్త వొరవడిని తీసుకువస్తారని ఆశిస్తూ, సభలో ఇటుపక్క నుంచి వెళ్లారు కాబట్టి ఈ పక్క కూడా చూస్తారని ఆశిస్తూ, రెండు సూచనలు చేయదలచుకున్నాను.

పార్లమెంటులో స్పీకరు పదవి చేయడం అనేది స్వాతంత్ర్యం వచ్చేక చాలా సులభంగా ఉండేది. ఈ చట్ట సభలలో ఇప్పుడది అతి కష్టమైన పనిగా అందరూ భావిస్తున్నారు. Speaker is one who does not speak but allows others to speak అనేది ఉంది. కాని, ఇప్పుడు కూర్చో, కూర్చో, లే లే అనే వరకూ వచ్చింది. సిటింగ్, స్టాండింగ్ మీ చేతిలో ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. కోర్టు ప్రొసీజరు ప్రకారం నేను అడ్వకేటుగా ప్రాక్టీస్ చేస్తున్నపుడు ఒకసారి సెల్‌ఫోను మోగింది. ఇమీడియెట్‌గా ఆ సెల్‌ఫోనును సీజ్ చేసి, 5 గంటల వరకూ అతడిని నిలబెట్టారు అక్కడున్న జడ్జి గారు. ఇలాంటి ఆలోచనలు చేసి, చట్ట సభల సమయాన్ని వృధా కాకుండా చూడాలి. పార్లమెంటులో చర్చలు బాగా జరగడానికి కొన్ని ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది. వాటిని మీరు తీసుకుని, ఇక్కడున్న వారి సలహాలు తీసుకుని చట్ట సభ సజావుగా జరగడానికి మంచి పుస్తకాన్ని ఒక దానిని తీసుకువచ్చి, రిజల్యూషన్సు తీసుకువచ్చి అందరి సలహాలు తీసుకుంటారని కోరుకుంటున్నాను. ఉత్తరోత్రా ఈ పక్కకు కూడా చూస్తారని, ఈ వైపు కూడా కన్ను పెట్టాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : ఏకగ్రీవంగా డెప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైన గౌరవనీయులు మహ్మద్ జానీ గారికి ప్రత్యేక అభినందనలు. ఎక్కువ మాట్లాడకూడదన్నారు. మాట్లాడిన వాళ్లు బయటకు పోతారన్నారు. ఇదేమి సంప్రదాయమో పెద్దల సభ ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ సభ పెట్టిన ఉద్దేశ్యం ఏమిటో గౌరవ సభ్యులు చెప్పారు. మనందరం ఇక్కడ కూర్చోడానికి కారకులు ఎవరో వారికి ధన్యవాదాలు చెప్పారు. కాంగ్రెసు పార్టీ, వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి చొరవతో ఇది వచ్చిందన్న అంశాన్ని ఇక్కడ ప్రస్తావించదలచుకున్నాను. నాకు వారితో పెద్ద పరిచయం లేదు. కొత్తగా ఉపాధ్యాయ వర్గం నుంచి వచ్చాను. స్వపక్షం, విపక్షం,ఏకపక్షం అని ఉన్నాయి. ఏదో ఒక పక్షంలో చేరమని నిన్నటి వరకూ చెప్పారు. ఇప్పుడు చెప్పరనుకుంటాను, డెప్యూటీ ఛైర్మన్ పదవిలోకి వచ్చారు కాబట్టి. స్వపక్షం, విపక్షం, ఏకపక్షం అన్ని పక్షాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందరి గౌరవాభిమానాలతో శాసన పరిషత్తు ఉద్దేశ్యాలను చట్టం యొక్క పరిధిలో రాజ్యాంగం నిర్దేశించిన మేరకు ప్రజా ప్రభుత్వాలు చేయాలి. మనమందరం ఆలోచించి పేద, బడుగు వర్గాల ప్రజలకు కూడు, గూడు, విద్య, వైద్యం, ఈ నాలుగు అంశాలపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే, కార్మిక నాయకుడుగా, కార్యకర్తగా, మినిస్టరుగా, ఈనాడు డెప్యూటీ ఛైర్మన్ పదవిలో ఉన్న మీరు పేద, బడుగువర్గాల అభ్యున్నతికి ఈ నాలుగు అంశాలకు ప్రాధాన్యత నిస్తారని కోరుతూ మళ్లీ నొక్కి వక్కాణిస్తున్నాను, కూడు, గూడు, విద్య, వైద్యం అంశాలపై ఏ సభ్యులైనా ప్రతిపాదిస్తే, వారు స్వపక్షమైనా, విపక్షమైనా, ఏకపక్షమైనా అందరినీ ఒకే పద్ధతిలో నడపాలని, ఆ విధంగా నడపగలిగిన సమర్థత మీకుందని మరొకసారి మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఈరోజు శుభదినం. మీరు డెప్యూటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు నిజంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గతంలో విజయనగరం జిల్లాలో అప్పుడు నేను ఎన్‌ఎస్‌యుఐ ప్రెసిడెంటుగా ఉన్నపుడు 1992-94లో కొన్ని ఇష్యూస్ మీద మీరు ప్రత్యేకంగా వచ్చి, సెటిల్ చేసిన నైపుణ్యం ఎప్పుడూ మరిచిపోలేను. అటువంటి సమర్థతతో, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవ చేశారు. అటువంటి మీరు ఈ రోజు ఎగువ సభకు డెప్యూటీ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయడం, బాధ్యతలు తీసుకుంటున్నందున మా పక్షాన అభినందిస్తూ, ముఖ్యంగా ఎమ్మెల్సీలు కొత్తగా 23 సంవత్సరాల తర్వాత ఏర్పాటు అయ్యారు కాబట్టి కొన్ని జీవోలు లేవు. ఆ జీవోలు తీసుకురావడానికి మీరు, కొద్దిమంది పెద్దలు కొన్ని కార్యక్రమాలు చేద్దామనుకున్నాము. అయితే, మీరు డెప్యూటీ ఛైర్మన్ అయినందున ఆ పని సులభతరంగా అవుతుందని భావిస్తున్నాము. ఎమ్మెల్సీలకు కొన్ని జీవోలు వచ్చాయి. ఇంకా కొన్ని రావాలి. అవన్నీ వచ్చే విధంగా, మా బాధ్యతలు నెరవేర్చే విధంగా, మాకు అవకాశాలు వచ్చే విధంగా, మీ నేతృత్వంలో రావాలని మనసా వాచా కోరుకుంటూ, ఈ విధాన మండలి ఏర్పాటు కృషి చేసిన ఏకైక వ్యక్తి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని అభినందించే కార్యక్రమం చేపడదామనుకున్నాం. దానికి మీరు నేతృత్వం వహించాలని కోరుకుంటూ గత 3 రోజులుగా మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై గౌరవ మంత్రి గారి సమాధానం రాబట్టి, నియోజకవర్గం పర్యటించినపుడు గర్వంగా చెప్పుకుందామని ఎన్నో ప్రశ్నలు మీ ముందు పెట్టాము. కాని దురదృష్ట వశాత్తు క్వశ్చనవరు రావడం, అప్పుడే కరెంటు ఈవెంట్సు పైన, ఆ సమస్యల పైన ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వెలిబుచ్చడం, వారిని మెప్పించడం, ఒప్పించడం గంట కాలం అయిపోయింది. అందువల్ల నిరాశకు గురయ్యాము. కాబట్టి మీ నేతృత్వంలో ఫ్లోర్ లీడర్సును పిలిచి అరగంట కరెంటు ఈవెంట్సుకు డిస్‌కషను పెట్టి, క్వశ్చనవరు వేస్టు కాకుండా చూడాలని కోరుతున్నాను.

మ.1.30

దానికి తగ్గ మార్గాలు ఏమైనా వుంటే చూసి శాసన మండలి, శాసన సభ జరుగుతున్న సమయంలోనే ఆ ముందు రోజు ఇష్యూస్ తీసుకువస్తున్నారు. అది లేనపుడు ఏమి చేస్తున్నారో మనకు తెలియదు. కాని సభ ముందుగా నిర్ణయించిన అజెండాకు భంగం లేకుండా దానికి ప్రత్యేకమైన సమయం కేటాయించాలని కోరుకుంటూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన శాసన పరిషత్తుకు తమరు గౌరవ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా మంది చాలా విషయాలు చెప్పారు. 1985వ సంవత్సరంలో ప్రతిపక్ష శాసన సభ్యుడిగా మీకు సభా నిర్వహణ మీద ఒక అవగాహన వుంది. 1989వ సంవత్సరంలో అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తిగా, మంత్రిగా మీకు అనుభవం వుంది. 2004-2009 మధ్య కాలంలో ప్రజా ఉద్యమాల పట్ల కూడా మీకు ప్రత్యేకమైన అవగాహన వుంది. ఈ నాలుగు సందర్భాలనూ పురస్కరించుకుని కొత్తగా వచ్చిన సభ్యులకు సలహాలు, సూచనలు ఇస్తూ, సభను హుందాగా, గౌరవప్రదమైన సాంప్రదాయాలతో ముందుకు తీసుకువెళతారని ఆశిస్తున్నాను.

రాజకీయాలకు అతీతమైన సభాధ్యక్ష స్థానం గురించి చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ యు.పి.ఎ. చెయిర్ పర్సన్ సోనియా గాంధీ గారు, మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో ఒక మైనారిటీ వర్గాలకు చెందిన మీలాంటి వ్యక్తిని, ఎంతో విలువలతో కూడిన వ్యక్తిని ఉపాధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టడం ద్వారా

ఈ రాష్ట్రంలో వున్న యావత్ మైనారిటీలకూ కాంగ్రెస్ పార్టీ క్లియర్‌కట్‌గా ఒక మెసేజ్‌ను పంపించింది. ఈ రాష్ట్రంలో వుండే మైనారిటీలు మైనారిటీలు కాదు, వారికి వుండే సమస్యల పరిష్కారం విషయంలో కాని, ఇంకా ఇతర విషయాలలో కాని కాంగ్రెస్ ప్రభుత్వం వారి వెనుక వుంటుందని తమరిని ఎంపిక చేయడం ద్వారా ఒక సంకేతాన్ని పంపించినందుకు యు.పి.ఎ. చెయిర్ పర్సన్ సోనియా గాంధీ గారికి, మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, పరిణతి చెందిన రాజకీయవేత్తగా, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన కాంగ్రెస్ పార్టీ వాదిగా, ముఖ్యంగా పేద ప్రజల సమస్యల పట్ల స్పందించిన మానవతా వాదిగా, అన్నిటికంటే మించి అద్భుతమైన వక్తగా ఈ రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకమైన స్థానం పొందిన మీరు, 23 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత ఏర్పడిన శాసన మండలికి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మాలాంటి యువకులం అందరమూ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలు, సాంప్రదాయాలు ఏ విధంగా వుండాలి, విధానాలు ఏ విధంగా వుండాలి అనే విషయంలో మీకు వున్న విజ్ఞానం – మీ పేరు మహ్మద్ జానీ అయితే పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల విషయంలో కాని, విధానాల విషయంలో కాని మీరు మహా జ్ఞాని అనే మాటను నమ్ముతున్నాము. ముఖ్యంగా ఈ సభలో వున్న అందరికీ ఏ రకమైన ఆలోచన వుందో నాకు తెలియదు కాని, నాకు ఒక ప్రత్యేకమైన లోటు కనపడుతోంది.

ఆల్ఫాబెటికల్‌గా మన సీటింగ్ ఏర్పడిన తరువాత, మీ ప్రక్కనే కూర్చునే అవకాశం ఒక వారం రోజుల పాటు నాకు లభించింది. ఈ వారం రోజులలో కొత్తగా శాసన మండలిలో అడుగు పెట్టిన వ్యక్తికి విధానాలు ఏ రకంగా వుంటాయనే విషయానికి సంబంధించి ఆలోచనలను పెంపొందించుకునే విషయంలో మీరు ఇచ్చిన సూచనలు ఈ వారం రోజులుగా నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ముఖ్యంగా మీరు ఈ స్థానం నుంచి ఆ స్థానానికి వెళ్లడం చాలా ఆనందదాయకమైన విషయం, వ్యక్తిగతంగా నాకు కొంచం లోటుగా అనిపిస్తుందని మనవి చేస్తున్నాను.

మీతో నాకు పార్టీ విషయాలలో అనుబంధం వుంది. మీకు పార్టీ పట్ల వున్న నిబద్ధత విషయంలో నాకు స్పష్టమైన అవగాహన, ఆలోచన వున్నాయి. ఏ రకంగా మీరు పేద ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో రాజకీయ నాయకులుగా పోరాడారో ఆ విధంగానే ఇప్పుడు ఆ స్థానం నుంచి ఈ సభలో మేమందరమూ ప్రస్తావించే అంశాలు ఏవైతే వున్నాయో, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రాధాన్యతను ఇవ్వమని, అటు వైపు, ఇటు వైపు అని కాకుండా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రాధాన్యతను ఇవ్వమని, ఈ సభ పెద్దల సభ అని అన్నప్పటికీ, చాలా మంది యువకులు, యువతులు వున్నారు, ఈ విధమైన కంపోజిషన్ వున్న ఈ సభలో భవిష్యత్ రాజకీయాలను ప్రభావితం చేయగలిగే నాయకులను ఇక్కడ నుంచి తయారు చేసేందుకు, మీ సలహాలు, సూచనల ద్వారా ఈ దేశ రాజకీయ భవిష్యత్తు యొక్క దిశ, నిర్దేశం చేసేందుకు ఉపయోగపడేలాగ మాకు సహకరించాలని, మేము కూడా ఆ బాటలో పయనిస్తామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.శేషారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడే దుర్గేష్ గారు చెప్పారు, తమను మహా జ్ఞానిగా అభివర్ణించారు, చాలా సంతోషం . మీలాంటి వ్యక్తి ఈనాడు సభాధ్యక్షుడిగా వున్నందుకు ఆనందిస్తూ, అభినందిస్తూ, ముఖ్యంగా ఒక విషయంలో నా భావనను తెలియజేస్తున్నాను. అంబేద్కర్ లాంటి మహానుభావుల ఆలోచనలతో, ఆశయాలతో భారత రాజ్యాంగం ఏర్పడి, అందులో పేర్కొనబడిన విధంగా ఎగువ సభను ప్రారంభించారు. కారణం ఏదైనా అది మధ్యలో రద్దు చేయబడింది.

మళ్లీ రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో, మిత్రుల ప్రోత్సాహంతో, ఈ సభ ఏర్పాటు చేయబడింది. ఈ సభలోకి వచ్చేముందు చాలా ఆశయాలతో, ఆలోచనలతో, ఎంతో కోర్కెలతో సభలోకి అడుగు పెట్టిన తరువాత సభా కార్యక్రమాలను చూస్తున్నపుడు చాలా బాధ కలుగుతోంది. ఇది మేధావుల సభ, పెద్దల సభ. ఈ సభవల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరగాలి. ఎన్నో న్యాయమైన కోర్కెలను నెరవేర్చవలసిన బాధ్యత సభ మీద వుండగా, ఈ సభలో ఎంతో సమయం వృధా అవుతోంది. కాబట్టి మీ నేతృత్వంలో, మీ డైరక్షన్‌లో ఈ సభలో జరిగే కార్యక్రమాలు ఫలప్రదం అయ్యేలా చేస్తారని ఆశిస్తున్నాను. దుర్గేష్ గారు చెప్పినట్లుగా చాలా మంది కొత్తవారు వున్నారు కాబట్టి సభాసాంప్రదాయాలను గురించి 2, 3 రోజులు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించమని తమను కోరుతున్నాను. ఇంత వరకూ ఆ కార్యక్రమం చేపట్టలేదు కాబట్టి ఇపుడు చేపడతారని ఆశిస్తూ, ఈ సభలో సభ్యుల యొక్క అంచనాల మేరకు మీరు సభను నిర్వహిస్తారని ఆశిస్తూ నేను ముగిస్తున్నాను.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఇంతమంది మాట్లాడిన తరువాత మాట్లాడవలసిన అవసరం లేకపోయినా మీ మీద వున్న అభిమానంతో 2 మాటలు మాట్లాడి ముగిస్తాను. నేను ఈ శాసన మండలిలో ప్రవేశించక ముందు, అనేక టి.వి. ఛానెల్స్‌లో మీతోకలిసి మాట్లాడడం జరిగింది. చాలా మంది పెద్దలు చెప్పారు. మీరు చాలా ఆవేశంగా మాట్లాడతారని. కాని నా అనుభవం ఏమిటంటే, నేను మీకంటే ఆవేశంతో మాట్లాడినపుడు మీరు నన్ను అభినందించారు. అంటే దాని అర్థం ఏమిటంటే, వ్యతిరేకించే అభిప్రాయాలు కాని, లేక ఏదైనా అంశం మీద విభేదించినా, అనుకూలించినా విషయ పరిజ్ఞానంతో మాట్లాడితే మీరు అభినందిస్తారని నాకు అర్థమైంది.

అందుచేత ఈ సభలో ఒక ఉన్నత శ్రేణి పార్లమెంటేరియన్‌గా చూసాము. సచార్ కమిటీ నివేదికపై మీరు చేసిన ఉపన్యాసంలో మీరు చేసిన అధ్యయనం చాలా స్పష్టంగా కనిపించింది. అందువల్ల ఈ సభలో ఒక అధ్యయనంతో కూడిన విషయ పరిజ్ఞానంతో కూడిన ఉపన్యాసాలు వుండాలని, కాని కేవలం ఉపన్యాస దురంధురులుగా మాత్రమే మిగిలిపోకుండా మేము రెయిజ్ చేసిన ప్రజా సమస్యలను ఈ సభ పరిగణనలోకి తీసుకునేలాగ మీరు చేస్తారని ఆశిస్తున్నాను.

మీ నాయకత్వంలో సమున్నత సాంప్రదాయాలు నెలకొల్పడానికి ఖచ్చితంగా మీతో మేము వుంటామని, ఆ రకంగా మా సహాయ సహకారాలు అందిస్తామని మీకు వాగ్దానం చేస్తూ, ప్రజా సమస్యలు లేవనెత్తే క్రమంలో ఎప్పుడైనా మీ ఆదేశాలను ధిక్కరించినా, మీరు గీసిన పరిధి దాటినా, అది మీ మీద అగౌరవంతో కాదని, కేవలం ప్రజా సమస్యల పట్ల మాకు వున్న నిబద్ధతను ప్రకటించడంలో జరిగే వ్యవహారంగా మాత్రమే పరిగణించాలని ఆశిస్తూ, మరొకసారి హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఆర్. వెంకట్రామి రెడ్డి .. I congratulate you for your election as Deputy Speaker and I wish you all success in the new assignment. అది చెబుతూ మీరు కాంగ్రెస్ పార్టీలో కాని, వ్యక్తిగతంగా కాని మీతో నాకున్న పరిచయాన్ని పురస్కరించుకుని, మీరు నాకు అందజేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీరు అడపాదడపా ఉర్దూలో మాట్లాడుతుంటే నాకు చాలా సంతోషంగా వుంటుంది. మీరు తెలంగాణా భాషలో చొచ్చుకుపోవాలని, తెలంగాణా ప్రాంతంలో ఏకం కావాలని, తెలంగాణా సంస్కృతిలో పోవాలని కోరుతూ వుంటారు. మీకు హైదరాబాదు లాంగ్వేజ్ అంటే ఇష్టమని అంటూ వుంటారు. ఏది ఏమైనా నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. నేను జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో నిజామాబాదులో వున్నపుడు మీరు షుగర్ ఇండస్ట్రీ మినిస్టర్‌గా ఫాక్టరీ విజిట్‌కు వచ్చినపుడు చిన్న రిప్రజెంటేషన్‌ను ఇస్తే, మీరు అప్పుడే దానిని పరిశీలించారు. ఎందుకంటే మామూలుగా అందరికీ ఏమి అలవాటు ?

మ. 1.40

ఏది ఏమైనప్పటికి, మిమ్మల్ని అభినందిస్తున్నాను. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షునిగా నిజామాబాద్‌లో ఉన్నప్పుడు మీరు షుగర్ ఇండస్ట్రీస్ మంత్రిగా ఉండి సారంగూర్ ఫ్యాక్టరీని విజిట్ చేశారు. అప్పుడు నేను ఒక అర్జీని ఇచ్చినప్పుడు సుమోటోగా అప్పటికప్పుడే పరిష్కరించారు. ఎందుకంటే "come to file", "go to file" అని చేయడం జరుగుతుంది. నేను కూడా మా ఎమ్.డి.కి సుమోటోగా ఆర్డర్ ఇవ్వాలని చెప్పాను. లేకపోతే ఫైల్ ప్రొసీజరులో లేట్ అవుతుంది. నేను ఎందుకు చెపుతున్నానంటే the Government process is so lengthy. మరో మారు మీకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ హౌజ్‌ని హుందాగా నడిపిస్తారని తెలియజేస్తున్నాను. సంపూర్ణ సహాయ సహకారాలు సభ్యులకు అందజేస్తారని, మీరు ఇచ్చే ఆదేశాలు తప్పకుండా పాటిస్తామని మనవి చేస్తున్నాను. ప్రొద్దున సుల్తాన్ అహమ్మద్ మాట్లాడేప్పుడు మినిట్స్ రికార్డ్ చేసే వారు తడబడుతున్నారు. కాబట్టి ఒక ఉర్దూ ప్రొసీడింగ్స్ రికార్డ్ చేసే వారిని నియమిస్తే బాగుంటుందని సూచన చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: మనదగ్గర ఉన్నారు.

శ్రీ కె. దిలీప్‌కుమార్ :- అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున, నా తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. మీతో నాకు ఎక్కువగా పరిచయం లేకపోయినా, మొట్టమొదటి సారిగా మిమ్మల్ని టి.వి. వారు నిర్వహించిన చర్చా వేదికలో కలుసుకోవడం జరిగింది. మీ ఉత్సాహం, ఆవేశం, ఆ వేడి నాకు కలిగాయి. ఆ వేడి చూసి నేను అనుకొన్నాను, 'మీరు 48లో పుట్టారా, లేక 68లో పుట్టారా అని. ఈ split personality ఆ చర్చా వేదిక కార్యక్రమమైన తరువాత బయటకు వచ్చి నన్ను కౌగిలించుకొని ఆశీర్వదించి మనస్ఫూర్తిగా నవ్వారు. ఒక విషయానికి వచ్చినప్పుడు, ఆ విషయంలో విభేధించాలే తప్ప, మళ్లీ వ్యక్తి గతంగా ఉండరాదన్నది విధానం నాకు బాగా నచ్చింది. ఆ తరువాత, రోజు ఇక్కడ పలకరించుకోవడం వల్ల మీ వ్యక్తిత్వం నాకు అర్థమైంది. మీరు అందర్ని ఎంకరేజ్ చేస్తారు. ప్రతి వారితో సరదాగా ఉంటారు. ఈ split personality ని నేను అప్రీషియేట్ చేస్తున్నాను. ఒక విషయానికి వచ్చినప్పుడు మాత్రమే మీ ఆవేశము, ఉద్రేకము ఉంటుంది. ఇటువంటి వ్యక్తిత్వం ఉన్న గొప్ప వ్యక్తి ఈ రోజు ఉపాధ్యక్షునిగా ఉన్నారు. మీ పైన సంపూర్ణ విశ్వాసం ఉంది. మాలాంటి యంగ్‌స్టర్స్‌కి మీరు దశ, దిశ నిర్దేశం కూడా చేస్తారని, మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ సభకు డైరెక్షన్ ఇవ్వాలని, ఈ సాంప్రదాయల పరిరక్షణకు, వాటిని ఎఛీవ్

చేయడానికి డెఫినెట్‌గా మీ అనుభవం కాంట్రిబ్యూట్ చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir first of all let me congratulate you on my behalf and on behalf of my party M.I.M. It is a great honour that Muslim Minority person is sitting in the Chair. It is a great honour for all of us here because you are an experienced person, senior politician, ex-minister and four times elected legislator. You have brought huge experience behind you. Let me assure you that from our side we will give our full cooperation to the Chair. Now that you are here, we can be rest assured that we will be given ample time to speak on the issues related to Minorities Welfare. But at the same time, we will be deprived of your wonderful speeches because you are a great orator.

Once again I would like to congratulate you on behalf of my party and I convey my heart felt congratulations to you, sir.

శ్రీపొన్నాల లక్ష్మయ్య :-అధ్యక్షా, చివరగా మాట్లాడుతున్నా, మిమ్మల్ని అభిమానించే మిత్రునిగా, మిమ్మల్ని అభినందించే అవకాశం నాకు కలిగినందుకు ఆనందిస్తున్నాను. మీరు నమ్మిన సిద్ధాంతాలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయలు , మీ పట్టుదలా ధోరణి, పోరట పటిమ మీగురించి తెలిసిన వారికి తెలియంది కాదు. మీ వ్యక్తిత్వం ఏ పదవిలో ఉన్నా వన్నె తెస్తుంది. అందివచ్చిన అవకాశాలు మరింత ఉన్నత స్థానాలకు మెట్లు అని భావిస్తాము. రాజకీయాల్లో ఉన్నందుకు ప్రజలు గర్వించే విధంగా రాజకీయాల్లో ఉన్నందుకు మనకు మనమే గౌరవించబడే విధంగా ఇటువంటి సభా కార్యక్రమాలు ప్రతిబింబింపజేసే విధంగా ఉండాలని కోరుకోవడంలో పెద్ద కోరిక కాదని నేను భావిస్తున్నాను. ఆ కోరిక ఎప్పుడు తీరుతుందా అనది భావిస్తూ, మిమ్మల్ని అభినందిస్తున్నాను. భగవంతుడు అన్ని రకాలుగా మంచి చేయాలని, మీ ద్వారా ఈ సభా కార్యక్రమాలు సజావుగా నడవాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ :- గౌరవ సభ్యులకు నన్ను ఎన్నిక చేసినందుకు, నా గురించి, సభా కార్యక్రమాల గురించి కొన్ని మంచి మాటలు, సలహాలు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభ ఔన్నత్యం పెంచడానికి, ఈ సభలో ప్రజా సమస్యలు చర్చకు వచ్చేట్లు చేయడంలో, రాష్ట్ర ప్రజలకు, తద్వారా సేవ చేయడంలో మనందరం కలిసి పనిచేసి, మీరు ఏదైతే విశ్వాసం నాపై ఉంచారో, అలాగే నా పార్టీ నాయకుడు, ఏ విశ్వాసంతో నన్ను ఇక్కడ కూర్చోమన్నాడో ఆ విశ్వాసాన్ని పరిరక్షణ చేస్తూ, ఈ సభ ఔన్నత్యాన్ని పెంచుతూ, రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తానని, నా మాటగా మీ అందరికి మనవి చేస్తున్నాను. అందరం కలిసి పనిచేద్దాం. చర్చాపూర్వకమైన సభని రూపుదిద్దుదాం. తద్వారా రాష్ట్ర ప్రజలకు సేవ చేద్దామనే మాట చెపుతున్నాను.

All the Papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

1. A copy in each of the Notifications issued in G.O.Ms. No.251, Home (General.A) Department, dated 10.10.2006 and G.O.Ms.No.60, Home (General.A) Department,

dated 03.04.2007, as required under Section 20 of the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) Act, 1993.

2. A copy of the Audit Reports on the Accounts of Visakhapatnam Urban Development Authority for the year 2002-2003, as required under sub-section 4 of Section 24 of Andhra Pradesh Urban Areas (Development) Act, 1975

## ప్రకటనలు

### టి.ఆర్.ఎస్. పార్టీ ఉపనాయకునిగా శ్రీ హెచ్.ఎ.రెహ్మాన్ వ్యవహరించుట గురించి

MR. DEPUTY CHAIRMAN: I am to announce to the House that a communication from Sri K. Dilip Kumar, Leader, T.R.S. Party has been received informing that Sri H.A. Rahman would act as Deputy Leader of their party in the House.

In view of the above, Sri H.A. Rahman would be Deputy Leader of T.R.S. Party in the House.

### లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్‌కి సంబంధించిన సమావేశం

### 24-7-07 సాయంత్రం 5.00 గంటలకు సెంట్రల్ హాల్‌లో జరిగే విషయం గురించి

2. I am to announce to the House that a meeting with regard to Legal Services Authority Act, (regarding the services offered by Legal Services Authorities) will be held today at 5.00 p.m., i.e., on 24th July, 2007 in the Central Hall of the Old Assembly Buildings. Hon'ble Chief Justice of A.P. High Court, the Pattern in Chief of A.P. State Legal Services Authority and Hon'ble Judges of A.P. High Court will address the Members.

All the Members are therefore requested to attend the above meeting. Before that at 4.45 p.m., there will be "HighTea" in the Central Lobby of Assembly. All the Members are requested to participate.

Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.50 p.m., to meet again at 10.00 a.m., on wednesday the 25th July, 2007)